వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 23, ఆగష్టు 2024 16 పేజీలు

## జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి కిట్ల ద్వారా పరీక్షలు చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



2 లో..

- డెంగ్యూ, చికున్‌గున్యా వ్యాధులతో మంచం పడుతున్న నగర వాసులు
- రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
- కాసులకు కక్కుర్తి పడుతున్న కార్పొరేట్ ఆసుపత్రులు
- ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలి
- డిమాండ్ చేస్తున్న ఓరుగల్లు ప్రజలు

# విష జ్వరాలతో విలవిల



హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త: గత పక్షం రోజుల నుండి డెంగి, చికున్‌గున్యాతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రజలు మంచం పట్టారు. విషజ్వరాలు విజృంభించడంతో ప్రజలు విలవిలలాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి ప్రభుత్వ వైద్యాధికారులు, ఉన్నతాధికారులు అలసత్వంతో ఉండటం వలన రోగులు గుర్రుమీద ఉన్నారు.

విద్యుత్ శాఖలో రూ.9 కోట్ల మేడారం జాతర

## మెటీరియల్ మాయం?



2లో..

- క్లోజ్‌కాని ఇనీషియల్ అకౌంట్స్
- కరెంటు మెటీరియల్ అడ్రస్ ఎక్కడ ?
- ఏఈపై కనీస విచారణ జరుపని అధికారులు
- ఏఈ పై పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసిన డీఈ
- విద్యుత్ శాఖపై జిల్లా లో తీవ్రస్థాయిలో విమర్శలు

ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త : ములుగు జిల్లా విద్యుత్ శాఖలో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరిగినట్లు తెలుస్తుంది. మేడారం జాతరలోని మెటీరియల్ రూ. 9 కోట్లు విలువ చేసే దానిని వర్క్ ఆర్డర్‌లు పూర్తి చేయక పోవడంతో ఆ మెటీరియల్ ఏమైందని పలువురు ప్రశ్నిస్తున్నారు. భారీ మొత్తంలో మెటీరియల్‌ను వేరే రాష్ట్రాలకు తరలించి అమ్ముకున్నారా ? లేక ఇదే రాష్ట్రంలో వేరే ప్రాంతాలలో గుట్టు చప్పుడు కాకుండా విక్రయించారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇంత మొత్తంలో వర్క్ ఆర్డర్లు పెండింగ్‌లో ఉండటం, ఇనీషియల్ అకౌంట్స్ సైతం క్లోజ్ చేయకపోవడం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా...

## ధర్నాతో దద్దరిల్లిన వరంగల్ తూర్పు



16లో..

- ఇది రైతు ప్రభుత్వం కాదు రైతులను మభ్యపెట్టే ప్రభుత్వం
- సవాలక్ష ఆంక్షలతో రైతు రుణమాఫి చేయడం సరికాదు
- ధర్నా మానవహారంతో దద్దరిల్లిన ఖిలా వరంగల్లు
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



16లో..

జిల్లా వైద్యాధికారి మురళిధర్

మహబూబాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. గురువారం కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని లక్ష్మితండాలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించారు.

# తల్లడిల్లుతున్న అన్నదాత




2లో..

- రుణమాఫీ కాక, రైతు భరోసా అందక రైతుల ఇక్కట్లు
- జాబితాలో పేరుంటే ఆనందం, రాకుంటే ఇక అంతేనా..
- రుణమాఫీకి రైతు భరోసాకు సంబంధం ఏమిటనీ ప్రశ్నిస్తున్న రైతులు
- కాలయాపన కోసమే రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణా..!
- పాలకుల మాటలు గెలిచాక నీటి మూటలేనా...? అంటున్న రైతులు
- ప్రభుత్వ విధానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

నెల్లికుదురు, ఆగస్టు 22, ప్రభాతవార్త: భారతదేశం ఎక్కువ జనాభా కలిగిన దేశం. మన వృద్ధికి, బతకడానికి ఉద్యోగం అవసరం కాబట్టి వ్యవసాయ పరిశ్రమ 70% మానవ వనరులను ఉపయోగించుకుంటుంది, అందుకే రైతులు భాతరదేశానికి వెన్నెముక అని పిలుస్తారు.

# విష జ్వరాలతో ప్రజలు విలవిల




మొదటి పేజీ తరువాయి

ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మహబూబాబాద్, జయశంకర్ జిల్లాలతో పాటు హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో రోజుకు వందల సంఖ్యలో డింగి చికెన్ గున్యా విశజ్వరాలతో ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ఓరుగల్లు నగరంలోని హన్మకొండ, వరంగల్, కాజిపేట ట్రైసిటి ప్రాంతాలలో గల కార్పొరేట్ స్థాయి ప్రైవేటు ఆసుపత్రులు రోగులను నిలువు దోపిడి చేస్తూ టెస్టుల పేరా ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు జనుగల్లా పీక్కు తుంటున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు తాము పనిచేసే పీహెచ్‌సీల్లో మెడికల్ కాలేజీల్లో ఎంజిఎంలో నామమాత్రంగా డ్యూటీలు చేస్తూ వందకు 70 శాతం పైగా వారి సొంత క్లినిక్‌లలో రోగులను అడ్మిట్ చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా వైద్య ఫీజులు లాగుతున్న నివారించాల్సిన వరంగల్, హన్మకొండ డీఎంఅండ్‌హెచ్‌వోలు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి ఈ విష జ్వరాలను ఆసరాగా చేసుకొని నగరంలో పేరుమోసిన కార్పొరేట్ పెద్ద ఆసుపత్రులైన రోహిణి, అజారా, మ్యాక్స్ కేర్, సంరక్ష, జయ, చక్రవర్తి లాంటి వందల సంఖ్యలో పుట్టగొడుగుల్లా పెరిగిన ప్రైవేటు వైద్యాలయాలు రోగుల బలహీణతలను ఆసరా తీసుకొని లక్షలాది రూపాయలు గుంజుతున్న టెస్టుల పేరా అధిక మొత్తంలో వసూలు చేస్తున్న సంబంధిత డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు అటు ల్యాబ్‌లలో ఇటు మెడికల్ సోర్ట్ ఫార్మసీలలో కాలం చెల్లిన, నకిలీ మందులను విక్రయిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విచారకరమని ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు వైద్యాన్ని ప్రభుత్వ అధికారులు ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. దీనికి ఉదాహరణ హన్మకొండ సుబేదారిలోని రోహిణి ఆసుపత్రిలో ఫార్మసిలో జరిగిన కాలం చెల్లిన మందుల విక్రయాలు ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డెంగి, మలేరియా, చికెన్‌గున్యా, వైరల్ విషజ్వరాలను నివారించాలని ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధిక ఫీజులు రోగుల వద్ద గుంజుతున్న కార్పొరేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుతున్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన ప్రోత్సహించిన చట్ట ప్రకారం నేరం

### ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో భాగం గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ పిఐపిఎస్

**ములుగు క్రైమ్, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా ఎస్.పి. డా॥ శబరీష్ ఐపిఎస్ ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో భాగంగా తన కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశాలలో చదువుకునే పై తరగతి (సీనియర్) విద్యార్థులు తమ క్రిందది తరగతి (జూనియర్) విద్యార్థులను వేధించడం దుశించడం కొట్టడం అగౌరవపరచడం మానసికంగా, శారీరకంగా / లైంగికంగా వేదించడం అమర్యాదగా ప్రవర్తించడం నేరపూరీత ఉద్దేశం కలిగి ఉండడం వారిని నిరోదించడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా నరపవర్తించడం, ఆర్థిక దోపిడీ అనగా డబ్బులు లాక్కోవడం లేదా బలవంతంగా ఖర్చు పెట్టించడం వంటి చర్యలను ర్యాగింగ్‌గా పరిగణించబడతాయని తెలియచేసారు.

**ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థిపై క్రింద చర్యలు తీసుకోబడతాయి.**

పాఠశాల లేదా కళాశాలలో అడ్మిషన్ రద్దు చేయబడుతుంది. పాఠశాల / కళాశాల నుంచి సస్పెండ్ చేయబడును. పోలీస్ విచారణకు గురి అవుతారు. నిరూపణ అయితే ర్యాగింగ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి తద్వారా భవిష్యత్‌ను తమ జీవన ప్రగతిని కోల్పోతారని, కావున ఎవరు కూడా ర్యాగింగ్ పాల్పడవద్దని తోటి విద్యార్థులను గౌరవించి తమ తల్లిదండ్రుల ఆశయాలను కళలను సహకారం చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్పీ తెలియజేశారు.

**పోలీస్ శాఖ ద్వారా ర్యాగింగ్ నిర్మూలించడానికి చేపట్టిన చర్యలు (జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ పి. ఐపిఎస్ ఆదేశాలతో)**

పాఠశాలలు మరియు కళాశాల వద్ద మఫ్టీలో పోలీసు అధికారులచే నిఘా. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా పాఠశాలలో మరియు కళాశాలలో పోలీసు అధికారి ద్వారా అవగాహన కార్యక్రమాల నిర్వహణ. ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని ర్యాగింగ్‌ని నిర్మూలించాలని ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే ములుగు పోలీస్ వారికి 8712670120 అను నెంబర్‌కి కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ములుగు మహేష్, బిగితే ఐపిఎస్, డిఎస్పీ ములుగు రవీందర్, ఆర్ఐ అడ్మిన్



## విద్యుత్ శాఖలో రూ.9 కోట్ల మేడారం జాతర

# మెటీరియల్ మాయం?

మొదటి పేజీ తరువాయి

ఉండటం ఏంటని జిల్లా వాసులు అంటున్నారు. ఈ వ్యవహారంలో ట్రాన్స్ ఉన్నతాధికారుల పాత్ర ఎంత ఉందనేది విచారణలో తెలనుంది. పెద్ద మొత్తంలో మెటీరీయల్ గోల్ మాల్ అయిందని తెలిసినా అధికారులు కనీసం విచారణ చేపట్టకపోవడం, పట్టించుకోకపోవడం వెనుక వారి పాత్ర కూడా ఏమైనా ఉన్నదా అనేది అనుమానస్పదంగా ఉంది. 2018 నుండి 2024 వరకు జరిగిన నాలుగు మేడారం జాతరల్లో సంబంధిత ఏఈ వేణు కుమార్ రూ. 9 కోట్ల 20 లక్షల విలువ చేసే 95 వర్క్ ఆర్డర్‌లు క్లోజ్ చేయక ఎంతో నిర్లక్ష్యంగా ఉన్నారు. నేనే రాజు నేనే మంత్రిని నన్ను ఎవరు ఏం చేయరనే ధీమాతో సదరు అధికారి ఉన్నారనేది చర్చనీయాంశం. ప్రతి మేడారం జాతరకు కోట్లాది రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈ నిధులతో జాతరలో భక్తులు ఇబ్బంది పడకుండా కాంట్రాక్టర్ ద్వారా పనులు చేపడతారు. పనులకు ముందు సంబంధిత ఏఈ కాంట్రాక్టరుకు మెటీరీయల్ స్టోర్ నుండి డ్రా చేసి ఇవ్వాల్సి ఉంటుంది. జాతర ముగిసిన తరువాత మొదట ఇనీషియల్ అకౌంట్స్ క్లోజ్ చేసి, ఆ తరువాత మెటీరీయల్‌ను స్టోర్‌కు అప్పజెప్పి వర్క్ ఆర్డర్స్ క్లోజ్ చేయాల్సిన బాధ్యత ఉంటుంది. కానీ అలా కాకుండా రెండింటిలో ఏ ఒక్కటి ఏఈ చేయక దర్జాగా ఉంటూ, డిఈ ఇచ్చిన మెమోలను సైతం పట్టించుకోక పోవడం జరుగుతుంది. ట్రాన్స్‌కో ములుగు డీఈ ది తాడ్వాయి మండలం కావడంతో ఏఈ వ్యవహారంపై ములుగు డీఈ నాగేశ్వర్ రావు ఎన్నోసార్లు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు సుమారు 20 వరకు మెమోలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇన్నేళ్లుగా మేడారం జాతరకు సంబంధించిన మెటీరీయల్‌ను స్టోర్‌కు అప్పగించకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెటీరీయల్‌ను కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై మెటీరీయల్‌ను అమ్ముకున్నారా ? లేక ఏదైనా చోట మెటీరీయల్‌ను డంపు చేసి ఉంచారా అనేది అధికారుల విచారణలో తెలియాల్సి ఉంది. సుమారు 95 వర్క్ ఆర్డర్లు పెండింగ్‌లో ఉండటంతో సదరు ఏఈని తాత్కాలికంగా విధుల నుండి తప్పించి వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అలా కాకుండా ఎలాంటి విచారణ చేయకపోవడం, కనీస చర్యలు తీసుకోక పోవడంతో తాడ్వాయి ఏఈ వేణు కుమార్ తన ఇష్టాను సారం మండలంలో వ్యవహరిస్తున్నారు. గతంలో ఏఈ తో పాటు మరో లైన్‌మెన్‌పై మంత్రి సీతక్కకు సైతం ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ జరిపించి వెంటనే ఏఈ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తల్లడిల్లుతున్న అన్నదాత

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరు జీవించడానికి ఆహారం ముఖ్యం కాబట్టి మనదేశానికి వెన్నెముక అని పిలువబడే రైతులు ఆహారాన్ని ఉత్పత్తి చేస్తారు. రైతు అంటే వ్యవసాయంలో నిమగ్నమై ఉన్న వ్యక్తి, దేశానికి వెన్నెముక రైతులే అని ప్రభుత్వాలు చెప్తుంటాయి, మనం వింటుంటాం, నిజమేనని అంటుంటాం కానీ ప్రభుత్వాలు మారినప్పుడల్లా మాది రైతు ప్రభుత్వం, మేము రైతులను రాజులుగా చేస్తాం, మాది రైతు రాజ్యం మని గత ప్రభుత్వం కంటే మా ప్రభుత్వం అన్నంపెట్టె అన్నధాతలను ఆదుకుంటాం, సంక్షేమ పథకాలు అమలు చేస్తాం ఇదిగో చూడండి, అదిగో చూడండి అంటు గొప్పలు చెప్పుకుంటూ అన్నదాతలను తమవైపు తిప్పుకోవాలని తహతహలాడుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో అన్నదాతలైన రైతులకు మేలు జరుగుతున్నది ఏమిటీ ? అన్నంపెట్టె అన్నదాతలకు ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సహం ఏమిటీ అనేది ప్రస్తుతం అన్నధాత హృదయాల్లో మెదులుతున్న సమస్య. ప్రభుత్వాలు మాత్రం రైతుల గురించి ఆలోచిస్తున్నామని, సంక్షేమాలు అందిస్తున్నామని చెప్పుకుంటున్నా, అట్టి సంక్షేమాలు తమ కుటుంబాల తలుపుతట్టక, అసలేం ఏమి చేయాలో అర్ధం కాక అన్నధాతలు తల్లితడిల్లుతున్న వైనం ప్రస్తుతం మండలం, జిల్లానే కాదు యావత్తు తెలంగాణ రాష్ట్రంలో ఉందని రైతుల ఆవేదనను బట్టి అర్ధం చేసుకోవచ్చు.

**ప్రభుత్వం రైతులకు ఆర్ధిక చేయూతను అందించేందుకు అమలు చేస్తున్న పథకాలు రైతు భరోసా :**

అన్నధాతల పరిస్దితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకెత్తు అయితే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత అప్పటి ప్రభుత్వం రైతుల సంక్షేమంకోసం అలోచించి 2018..19ఖరీఫ్ సీజన్‌నుండి రైతులు పంటలు పండించుకోవడానికి ప్రవేట్ వ్యక్తుల వద్దకు వెళ్ళి ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో రూ.10వేలతో రెండుపంటలకు పెట్టుబడిని సకాలంలో అందచేసింది,కానీ ఇటీవల అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే తాము అధికారంలోకి వస్తే మాది పూర్తిగా రైతుల ప్రభుత్వం రైతులకు ఆర్ధికచేయూతను ఇవ్వడం కోసం రెండు పంటలకు పెట్టుబడి భరోసా రూ.15లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం మాదిరిగా అధికారంలోకి వచ్చిన మొదటిసారి యాసంగి పంటకు ఎకరాకి ఒక్కంటికి రూ.5వేల చొప్పున ఇచ్చి,వచ్చే సీజన్‌నుండి సాలుకొక్కంటికి వర్షాకాలం పంటపెట్టుబడికి ఎకరాలకి రూ.7500చొప్పున ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వర్షాకాలం పంటలు నాటడం అయ్యిపోయే వరకు వచ్చినా.. ఇంతవరకు రైతు భరోసా ఇవ్వకపోగా ఇన్ని ఎకరాలకు,అన్ని ఎకరాలకు ఇవ్వాలని రైతులకు మభ్యపెట్టాడానికి కాలయాపన చేస్తుందని,ప్రభుత్వం ఇవ్వాలనుకున్నప్పుడు 5లేదా10 ఎకరాల కటాఫ్ నిర్ణయించి ఇవ్వోచ్చుకదా..! కాలయాపన చేస్తు రైతుల పంటపెట్టుబడి ఇవ్వకుండా అన్నధాతలు ఇబ్బంది పెట్టడం కాదా అని అన్నధాతలు ప్రభుత్వ విధానంపై గుర్రుమంటున్నారు.

**రైతు రుణమాఫీ :**

బ్యాంక్‌ల్లో రైతులు తమతమ ఆర్ధిక బారాన్ని మోయలేని పరిస్దితుల్లో రైతులకు బ్యాంక్‌ల్లో ఉన్న వ్యవసాయ రుణాలను చెల్లించి రుణ విముక్తి చేయడమే రుణమాఫీ పథకం ఉద్దేశ్యం.తెలంగాణ సాధించుకున్న తరువాత మొదటిసారి అధికారం చేపట్టిన ప్రభుత్వం బ్యాంక్‌లో రైతులకు ఉన్న 1లక్ష వరకు రుణాన్ని విడుతల వారిగా రుణవిముక్తి చేయడంతో రైతులకు ప్రభుత్వం చెల్లించిన సొమ్ము వడ్డిలకే సరిపొయిందని,రుణమాపి జరిగినా తిరిగి మాచేతికి ఏమి రాలేదని రైతులు ఆందోళన చెందారు,ఇక రూ.2లక్షలు,2లక్షలపైన రుణాలు ఉన్న రైతులను పట్టించుకోలేదని అపవాదం అప్పటి ప్రభుత్వాని ఉంటే,కానీ నేటిపాలక ప్రభుత్వం రూ.2లక్షలు,అపైనా రుణాలున్నా రుణవిముక్తులను చేస్తామని చెప్పిందని,కానీ రూ,1లక్ష,1.50,2లక్షలు వరకు మాఫీ చేశామని చెప్తున్నా మాఫీ కాని వారి సంఖ్య 40%వరకు ఉంటుందని రైతులు అరోపిస్తున్నారు.ఇక రూ.2లక్షలకు అపైన రుణం ఉన్న రైతులకు రుణమాఫీ అవుతుందా..?కాదా..! అనే సందిగ్దంలో రైతులు వ్యవసాయ అధికారులు,బ్యాంక్‌లు చుట్టు తిరుగుతాన్నామని ఇదేం పరిస్దితి అని ఆవేదన వ్యక్తం చేస్తు,ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.2లక్షల వరకే మాఫీ మిగితా డబ్బులు రైతులు చెల్లించమంటే మరోబాకీ చెయాల్సి వస్తుందని లోన్ మాఫీ అవుతుంది అనుకున్నాం కానీ చెల్లించడానికి అప్పు ఎక్కడా చేయలా అని తలలుపట్టుకుంటున్న పరిస్దితి ప్రస్తుతం రైతుల్లో నెలకొంది.ప్రభుత్వం స్పష్టత ఇచ్చి ఏ ఇబ్బందులు లేకుండా రుణమాఫీ చేయాలని కోరుకుంటున్నారు.

**ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నాం : మండల వ్యవసాయ అధికారి యాస్మిన్**



ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు రుణమాఫీ రైతుల వద్దనుండి రైతు వేధికల వద్ద ధరఖాస్తులు తీసుకుని ఆధార్,బ్యాంక్,ఇకేవైసి ఇంకా ఏమైన సమస్యల వలన రుణమాఫీ రాలేదా అనే విషయాన్ని గుర్తించి పరిశీలించి పరిష్కరింస్తున్నాం.రూ.2లక్షలకు పైబడిన రుణమాఫీపై 2,3రోజుల్లో ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు రానున్నాయనే,ఉన్నతాస్దాయి అధికారుల నుండి సమాచారం ఉందని,అర్హత ఉన్న అందరు రైతులకు రుణమాఫీ అవుతుందని,రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదు.

# ఆదివాసీ హక్కులకై పోరాటం తుడుందెబ్బ

కొత్తగూడ ఆగస్టు 22 ప్రభాతవార్త

ఆదివాసీ హక్కుల పై నిరుద్యోగుల కు ఉద్యోగ కల్పన కై ప్రభుత్వం పై పోరాటం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా హక్కులు,చట్టాలను ఖచ్చితంగా అమలు చేస్తూ ఆదివాసీల ను విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో అభివృద్ధి పదం లో నడిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తూ అడవి బిడ్డల కు అన్యాయం చేస్తుందని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావోస్తున్నా ఆదివాసీల పట్ల ఎలాంటి పట్టింపు లేక పోయిందని అన్నారు.అందుకే ఆదివాసీలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని 2024



డియస్సి కోట ప్రకటించాలని జీవో నెంబర్ 3 ని అనుసరించి రిక్రూట్ మెంట్స్ జర్నాలి,ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ని నియమించాలిలని అన్నారు.ఐటీడీఏ లోని బ్యాగ్ లాగ్ పోస్టులను భర్తీచేయాలని,ప్రత్యేకంగా ఏజెన్సీ డీఎస్సీ ని ఏర్పాటు చేసి ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధబోయిన జీవన్,అలెం జంపయ్య,కుంజ నర్సింగరావు,మల్లెల సందీప్,సిద్ధబోయిన లక్ష్మీనారాయణ,పవన్,మునేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉప్పరపల్లి గ్రామంలో చోరీ

కేసముద్రం, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం ఓ ఇంట్లో చోరీ జరిగింది. గ్రామంలోని బుర్ర సంపత్ ఇంట్లోకి చొరబడిన దొంగలు బంగారు నగలు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. సుమారు 16 తులాల బంగారం చోరీకి గురైనట్లు గ్రామస్తులు చెప్పుకుంటున్నారు. కాగా ఈ సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు గ్రామానికి చేరుకొని దర్యాప్తు జరుపుతున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గూడూరులో షోయబుల్లాఖాన్ వర్ధంతి

గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త



కలం యోధుడు, దివంగత ప్రముఖ జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వర్ధంతిని టియుడబ్ల్యుజె(ఐజెయు) మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షోయబుల్లాఖాన్ చిత్రపటానికి జర్నలిస్టులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా జర్నలిజానికి అంకితమై నిజాం నిరంకుశత్వంపై రాజీ లేని పోరాటం చేసిన షోయాబుల్లాఖాన్ అన్ని తరాల జర్నలిస్టులకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. వృత్తి నిబద్ధతతో పని చేస్తూ అమరులైన జర్నలిస్టుల ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబరం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరె పాపాయ్య, మండల ప్రధాన కార్యదర్శి భూక్య మంగీలాల్‌తో పాటు కన్న వెంకటేశ్వర్లు, ఈసం సురేష్, కుందూరు కరుణాకర్‌రెడ్డి, గంధసిరి రవీందర్, భీమగాని యాదగిరి, పానుగంటి అజయ్‌కుమార్, దేసు నరేష్, శ్రీధర్, సురేష్, టిడబ్ల్యుజెఎ ప్రతినిధి భానోతు నర్సింహా పాల్గొన్నారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న మాజీ ఎంపిటిసి కత్తి స్వామి కూడా షోయబుల్లాఖాన్ చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త

జిల్లా ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో మండలంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈమేరకు మండలంలోని మర్రిమిట్ట



గ్రామంలో, గూడూరు పిహెచ్‌సిలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో షుగర్, బిపి పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేసారు. ముఖ్యంగా మోకాళ్ళ, కీళ్ళ, నడుము నొప్పులు, మలబద్దకం, కడుపులో మంట తదితర వ్యాధులకు కూడా మందులు పంపిణీ చేసారు. ఈ రెండు చోట్ల నిర్వహించిన వైద్య శిబిరాల్లో 79 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేసినట్లు ఆయుష్ జిల్లా మేనేజర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆయుష్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను కూడా శిబిరానికి వచ్చిన వారికి అందజేసారు. ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్యాధికారిణి రావుల మమత, ఫార్మసిస్టు పద్మ, ఇందు, శైలజ, ఎఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

కేసముద్రం, ఆగస్టు 22, ప్రభాతవార్త

విలేజి కేసముద్రంకు చెందిన బొల్లోజు సులోచన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఓబిసి విభాగం అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ సహకారంతో ఆ గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బియ్యం అందజేసారు. కార్యక్రమంలో కత్తెరశాల శ్రీనివాస్, చిట్ల రవి, ఎన్నమాల మహేందర్, మేకల లచ్చుమ్మ, బొమ్మరబోయిన సతీష్ పాల్గొన్నారు.

## రైతులందరికి రూ. 2 లక్షల రుణమాఫీ

-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

-చిట్యాలలో రైతు రణం పేరుతో ధర్నా,రాస్తారోకో...

చిట్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త




ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రైతు రుణమాఫీ హామీ మేరకు రూ. రెండు లక్షల రుణమాఫీ బేషరతుగా చేసి రైతులను అప్పుల నుండి విముక్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలో రైతు రుణం పేరుతో గురువారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైనా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు.మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి అధికారం దక్కగానే హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికి రూ 2 లక్షల మేరకు పంట రుణాలను మాఫీ చేసి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల దశలవారిగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మండికొండ రవీందర్‌రావు, ఏరుకొండ రాజేందర్, యూత్ మండలాధ్యక్షుడు తౌటమ్ నవీన్, మాజీ సర్పంచులు కర్రె మంజుల అశోక్ రెడ్డి, మహేందర్, దామరబోయిన నారాయణరావు, ఎంపీటీసీ జంబుల తిరుపతి, నాయకులు దొడ్డె శంకర్, అల్లం రవీందర్, పిట్ట సురేష్ బాబు, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, చిలువేరు రమణాచారి, అరవింద్ రెడ్డి, ఏలేటి రాజు, జెట్టి కుమార్, రవీందర్, మహిళా నాయకురాలు సరోజన,ల్యాండే శివాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు మైలారం గ్రామస్తులు ముందుకు రావాలి...

గణపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



సీసీ కెమెరాలు ఏర్పాటుకు మైలారం గ్రామ ప్రజలు ముందుకు రావాలని గణపురం ఎస్సై రేఖ అశోక్ అన్నారు. గురువారం మైలారం గ్రామంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులు సమానంగా పనిచేస్తుందని నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరా ఎంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కెమెరా ఏర్పాటుకు గ్రామంలోని వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, యువకులు ప్రజలు సహకరించాలని తెలిపారు

## ఖాతాదారుల సమస్యలు తీరుస్తుంది

కొత్తగూడ ఆగస్టు 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల సమస్యలు వెంటనే తీరుస్తుందని బ్యాంక్ మేనేజర్ నరేష్ అన్నారు.గురువారం ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల దినోత్సవాని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఖాతాదారుల కు కావాల్సిన సేవల పై వివరాలు అడగడం తో పాటు మొబైల్ ఆన్‌లైన్ సేవలలో ఇబ్బందుల గురించి కొంత వివరించారు.ఖాతాదారులకు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతున్నా అని సైబర్ నేరస్తులు ఫోన్ వస్తే ఎలాంటి సమాచారం ఇవ్వదని తెలిపారు.ఖాతాదారులు మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉందని అదనపు సిబ్బందిని కేటాయించాలని,అంతేకాకుండా అత్యవసర పరిస్థితుల్లో క్యాష్ కౌంటర్లు రెండు ఏర్పాటు చేయాలని మేనేజర్ ను కోరారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం గుణ్ణపల్లి శ్రీనివాస్,అసిస్టెంట్ మేనేజర్ సాగర్,భద్రయ్య,వినయ్,అశోక్,బీసీలు లక్ష్మణ్,అటెండర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వత్తులతో శాంతి ర్యాలి

కొత్తగూడ ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలోని మొండ్రాయిగూడెం గ్రామపంచాయితీలో స్నేహశీలా మహిళా సంఘం వివో ఆధ్వర్యంలో డాక్టర్ మౌమిత మీద జరిగినవ లైంగికప దాడి చేసి చంపిన వారిని వెంటనే శిక్షించి మౌమిత కుగుంబానికి న్యాయం చేయాలని మహిళలు కోరుతూ కొవ్వత్తులతో శాంతి ర్యాలి తీసి నివాళి అర్పించారు.మహిళల కోసం ప్రత్యేక రక్షణ కల్పించి దేశ రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు గ్రామీణ పట్టణ మహిళలకు స్వగ్రామంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బంగారి నరేష్,సీఏ కుమారస్వామి,బంగారి భారతి కిషన్‌రావు,బంగారి నారాయణ, కృష్ణయ్య , సంఘాలు ఉద్యోగు లు, రైతులు,యువ క్రాంతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మాటలను వక్రీకరించారు

గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు తీరుపై, పూర్తిగా అమలు కాని పంట రుణాల మాఫీ వ్యవహారంపై ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడిన మాటలను కాంగ్రెస్‌పార్టీ వారు వక్రీకరించి ఆయనపై అడ్డగోలు విమర్శలు చేయడం సరైంది కాదని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, సీనియర్ నాయకుడు దేవేంద్రాచారిలు ఖండించారు. పంట రుణమాఫీ పూర్తిగా అమలు కాకుండానే గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు మాటల వరకే పరిమితమవుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రుణమాఫీకి అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు.

# విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**



*గణపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త*

విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం గణపురం మండలంలోని గాంధీ నగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు, భద్రపరిచే గది, విద్యార్థుల డార్మెటరీ, విద్యార్థులకు భోజనం సౌకర్యం, క్లాస్ రూమ్స్ పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థి మహంతి స్వస్థతో లెక్కలు చేపించి అభినందించి భవిష్యత్తులో ఏంఅవుతామని అడుగగా తాను డాక్టర్ కావాలని అనుకుంటున్నానని చెప్పగా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకొని బాగా చదువుకోవాలని సూచించారు. వసతి గృహం నిర్వహణ బాగుందని ఇదే స్పూర్తిని కొనసాగించాలని సూచించారు. 5 నుండి 9వ తరగతి వరకు ఇక్కడ బాలికలకు విద్యాభోధన జరుగుతున్నదని తెలిపారు. మొత్తం 381 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నట్లు ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధానంగా అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వంటలు ఎలా ఉన్నాయంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వసతిగృహ సందర్శన రిజిస్టర్లో సంతకం చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి విద్యాలయ ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరేష్ తహసిల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో భాస్కర్, ప్రిన్సిపల్ స్వప్న, పిఈటిపి సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## నిందితుడు అరెస్ట్ : రిమాండ్‌కు తరలింపు

*కాటారం, ఆగస్టు 22, ప్రభాతవార్త*

కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నగునూరి సాయికిరణ్‌పై చెన్నూర్ మండలం భవురావుపేట గ్రామానికి చెందిన అతని బావ కమ్మగోని ప్రణయ్ కత్తితో మంగళవారం రాత్రి హత్యయత్నం చేశాడు. దీనితో ప్రణయ్ బావమరిది బుధవారం కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై నిందుతుడు ప్రనయ్‌ని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

## తాడిచర్ల కళాశాలను తనిఖీ చేసిన డిఐఈఓ

*మల్హర్‌రావు, ఆగస్టు 22, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి భూక్య వెంకన్న ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహణ సంబంధిత రికార్డులు పరిశీలించారు. తరగతుల నిర్వహణ, ఎంసెట్ క్లాసుల నిర్వహణ కళాశాలకు హాజరుకాని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయదేవి అధ్యాపకులు, నరేందర్, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, రవీందర్, స్వరూప రాణి, నరేష్, భరత్ రెడ్డి, జయపాల్, రవి, కళాశాల సిబ్బంది రవి, షబ్బీర్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ రాజమణిని పరామర్శించిన పుట్ట మధు

*కాటారం, ఆగస్టు 22, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని రేగులగూడెం మాజీ ఎంపీటీసీ జందం రాజమణిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీటీసీని పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. వారి వెంట బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ కాటారం మండల ఉపాధ్యక్షుడు మండల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీలక్ష్మీ చౌదరి, చల్ల శేఖర్, జాగరి మహేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

**-తాడిచర్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో వసతి గృహాల్లో వైద్య పరీక్షలు**

*మల్హర్‌రావు, ఆగస్టు 22, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ వసతి గృహాలలో గురువారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం రిగింది. మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్, దుబ్బపేట కస్తూరిబా హాస్టల్‌లోనే విద్యార్థులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులతో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా వైద్య సిబ్బంది నిర్వహించిన పరీక్షల్లో జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి మెడిసిన్ అందజేయడం జరిగింది. వైద్యాధికారి డాక్టరన ప్రత్యూష, డీఈవో చంద్రమోహన్, హెల్త్ సూపర్వైజర్లు నాగరాజు,రాధా మరియు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనుబాబు

*కాటారం, ఆగస్టు 22, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెంఉన మారగొని రమేష్-పూజిత వివాహానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, చీర్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, దుద్దిల్ల అభిమానులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుంది

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక**

*కాటారం, ఆగస్టు 22, ప్రభాతవార్త*



కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ ఎం మౌనిక ఆధ్వర్యంలో చింతకాని క్రాస్ మరియు టిఎస్‌డబ్ల్యూఆర్ జేసీ బాలికల హాస్టల్ దామెరకుంట గ్రామంలో రెండుచోట్ల ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. బాలికలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు, జ్వరపరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.హాస్టల్లో శానిటేషన్, వంట గదులు సందర్శించి దోమలు, ఈగలు వాలిన పదార్థాలు పెట్టరాదని తెలియజేశారు. బాలికలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేశారు. పర్సనల్ హైజీన్ గురించి తెలియజేస్తూ, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వండిగిన ఆహార పదార్థాల మీద ఎల్లప్పుడూ మూతలు ఉంచాలని తెలుపుతూ, హ్యాండ్ వాష్ గురించి తెలియజేశారు. చింతకాని క్రాస్ రోడ్‌లోని ఉచిత వైద్యఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు ఉచిత వైద్యఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇంటింటికి జ్వర పరీక్షలు నిర్వహించారు. చుట్టుప్రక్కల డ్రైడే కూడా నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. త్రాగునీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాత వడపోసుకుని త్రాగాలని అన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైడే నిర్వహించారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సుమన్, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎంలు విజయ లక్ష్మి, రజిని, సరళ, చింతకాని గ్రామపంచాయతీ సెక్రటరీ శేఖర్, ఆశాలు లక్ష్మి, రజిత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అసమర్థ ప్రభుత్వం ఆగం చేస్తుంది

*మొగుళ్ళపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త*

అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తుందని మాజీ జడ్పిటీసీ జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డిలు అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, తీరా ప్రభుత్వంలోకి వచ్చాకా కొర్రీలు పెడుతూ రైతులను ఆగం చేస్తుందని రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేసే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దానబోయిన రాములు, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, వరంగల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పిన్నింటి వెంకట్ రావు, బైరగోని లవయ్య, ముదుపు రవీందర్, కోతే లింగారావు, నేర్పటి శ్రీనివాస్, దేవునూరి కుమార్, గంట రవీందర్ రెడ్డి, గొల్లపల్లి తిరుపతి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులతో రాజకీయాలు వద్దు

**-అందరికీ రుణమాఫీ చేసి తీరాల్సిందే**

**-100 శాతం రుణమాఫీ వరకు బిఆర్ఎస్ పోరాడుతుంది**

**- మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త- బాలసముద్రం:

రైతులందరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొనబడిన విధంగా వంద శాతం రుణమాఫీ చేయాలని మాజీ చీఫ్, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.



గురువారం బిఆర్ఎస్‌పార్టీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రొఫేసర్ జయశంకర్‌సార్ స్మృతి వనం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎద్దు ఏడ్చినా రాజ్యం బాగుపడదని, రైతులను రేవంత్ సర్కార్ మోసం చేయవద్దని కేసిఆర్ ప్రభుత్వం రైతులను రాజులను చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల పాలు చేస్తుందని ఆరోపించారు. రైతు రునమాఫీ పూర్తిగా చేస్తామని చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్ నేడు కొంత మందికి చేసి రైతులను మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తిగా అయింది అంటాడు. మంత్రులు ఇంకా చెయ్యలేదు అంటారు. ఎలాంటి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, నర్సింగ్, రంజిత్‌రావు, రాధికారెడ్డి, దివ్యశ్రీ, రాజునాయక్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, జన్నార్ధన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు బాబురావు, సారంగపాణి, జోరిక రమేషన, వేణు, రైతు సమన్వయ సమితి సభ్యులు చుంచు కృష్ణ, నాయకులు నరెడ్ల శ్రీధర్‌కుమార్‌యాదవ్, అశోక్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు మహిళలు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కేంద్ర సంఘం నేతలను కలిసిన టిఎన్‌జీవోస్

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండ జిల్లా ఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా నేతలు నాంపల్లిలోని టీఎన్‌జీవోస్ భవన్‌లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న కేంద్ర సంఘం నాయకత్వానికి అభినందనలు తెలుపుతూ ట్రాన్స్ఫర్‌లలో ఉద్యోగులకు న్యాయం జరిగేలా చేసిన నాయకత్వానికి హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ నేతలు మేయిజ్ లక్ష్మి, ప్రసాద్, రాజేష్‌ఖన్నా, గౌతం, లక్ష్మణ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి కాళేశ్వరం ఏటూరునాగారం రూట్లలో సెమి డిలాక్స్ బస్సులు

**-ఆర్టీసి రీజనల్ మేనేజర్ డి.విజయభాను**

ప్రభాతవార్త- బాలసముద్రం:

వరంగల్ రీజియన్ పరిధిలో నూతనంగా సెమీ డిలాక్స్ బస్సులను ఏటూరునాగారం, భూపాలపల్లి, కాళేశ్వరం రూట్లలో నడుపనున్నట్లు ఆర్టీసి రీజనల్ మేనేజర్ డీ.విజయభాను ఒక ప్రకటణ ద్వారా తెలిపారు. ఈ బస్సులలో ఎక్కిన ప్రతి ఒక్కరు(స్త్రీ,పురుషులు) టిక్కెట్ తీసుకోవాలసి ఉంటుందని డిలాక్స్ బస్సు కిలో మీటర్‌కు రూ.1.44, ఎక్స్‌ప్రెస్ బస్సు కిలో మీటర్‌కి రూ.1.26, సెమి డిలాక్స్ బస్సు కిలో మీటర్‌కి చార్జ్ రూ. 1.37 నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు.

## జర్నలిస్టు సిరిపురం తిరుపతిరెడ్డికి ఘన నివాళి

ప్రభాతవార్త- బాలసముద్రం:

జర్నలిస్టు సిరిపురం తిరుపతిరెడ్డి చికిత్స పొందుతు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను జర్నలిస్టులు పరామర్శించి ఆయన మృతిపట్ల ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు 25వ ఆర్థిక సహాయం, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ పరామర్శలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు బొడిగె శ్రీను, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పోడిచెట్టి విష్ణువర్ధన్, వివిధ యూనియన్ల నేతలు, గడ్డం రాజిరెడ్డి, పిన్ని శివకుమార్, దాసరి కృష్ణారెడ్డి, బిఆర్ లెనిన్, మస్కపురి సుధాకర్, మాడం రజినీకుమార్, దుర్గాప్రసాద్, కొరుకుప్పుల నరేందర్, శ్రీధర్‌రెడ్డి, నంబూద్రీపాల్, మచ్చిక అరుణ్, పొగాకుల అశోక్, దొంతు నవీన్, బండి పర్వతాలు సది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో డెంగ్యూ మలేరియా జ్వరాలు వ్యాపిస్తున్నాయి

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల ములోని సూరారం, వల్భాపూర్, కోతులనడుమ తదితర గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా ఇతర దోమల నుండి వచ్చే రోగాలు గ్రామస్తులకు వ్యాపిస్తున్నాయి అని సూరారం మాజీ ఉపసర్పంచ్ సంకర్తీన ప్రహ్లద రావు అన్నారు. మండల కేంద్రంలో రైతు రుణమాఫీ ధర్నా కార్యక్రమాములో మాట్లాడారు. అనంతరం మీడియాతో దోమల వృద్ధి చెందుతున్న విషయంపై వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు, గ్రామ కార్యదర్శులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడంపై గ్రామాల్లోని ప్రజలు మండ్డిపడుతున్నారు. అలాగే దోమల స్ప్రే మెషిన్ వెంటనే ఏర్పాటు చేసి గ్రామాలలో నివారణకు సంబంధించిన మందు సామాగ్రితో స్ప్రే చేయించాలని అన్నారు. గ్రామాలు దోమలకు నిలయలంగా మారినాయానీ ఈ సందర్భంగా అన్నారు. వర్షకాలము దృష్టిలో ఉంచుకొని గుంత్తల్లో పేరుకపోయిన నీళ్లలో దోమలు గుడ్డు పెట్టే ఛాన్స్ ఉన్నందున దోమలు వృద్ధి చెందకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని, వారి పర్యవేక్షణ కరువైందని ఈ సందర్భంగా సంకీర్తన ప్రహల్లాదరావు మీడియాతో వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగ్గే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ మొహం పెట్టుకుని రోడ్లపైకి వస్తారు

**-రైతులను రుణ విముక్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది**

**-రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది**

**-టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో టీపీసీసీ మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ నిధులను విడుదల చేసి లక్షలాది మంది రైతులకు రుణమాఫీ చేసింది. రైతుల ఖాతాల్లో సీఎం రేవంత్ రెడ్డి డబ్బు జమ చేయించారని అన్నారు. రుణవిముక్తి పొందిన లక్షల మంది రైతులు తమ ఇళ్లలో పండుగ చేసుకుంటుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకుల కళ్ళు మండుతున్నాయని అశోక్ రెడ్డి విమర్శించారు. సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీ కానీ కొద్ది మంది రైతుల విషయంలో వాస్తవాలను వక్రీకరించి బీఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతుండడం సిగ్గు చేటనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేక కళ్ళు మండుతున్న బీఆర్ఎస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని, తప్పకుండా రైతులే తగిన గుణపాఠం మళ్ళీ చెబుతారని టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి బీఆర్ఎస్ లీడర్లను హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చెయ్యాలి

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో బీఆట్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో భాగంగా మండల ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ అధ్యక్షతతో జరిగిన ధర్నా కార్యక్రమానికి వారితో పాటు అధ్యక్షులు పిట్టల మహేందర్, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, జిల్లా రైతు విమోచన అధ్యక్షులు హింగే భాస్కర్ రైతు రుణమాఫీపై ధర్నా కార్యక్రమంఓల భాగంగా మాట్లాడారు. వారు మాట్లాడుతూ.. ఆగస్టు 15 లోపు రెండు లక్షలు రైతు ఖాతాల్లో జమ అవుతాయని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులపై బురదజల్లే ప్రయత్నం చేసిందని, రుణమాఫీ కాని వారు చాలామంది ఉన్నారని, రైతులకు న్యాయం చేసే వరకు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని నీలిమ- రాజేందర్‌రెడ్డి పుణ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం హన్మకొండ ఆదాలత్ జంక్షన్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు.

## రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ధర్నా

శాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రునమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైలుందరికి తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలని లేని పక్షంలో ఈ ధర్నా కార్యక్రమాలను మరింత ఉద్రిక్తం చేసి రైతులకు న్యాయం చేకూరేలా కృషి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పెద్ద మోసం

**కీర్తి వస్తే వాళ్లది.. అపకీర్తి వస్తే మాదా?**

**ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి**

**భారాసా మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**





***ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :*** రైతు రుణమాఫీపై రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను మోసం చేశారని, రైతులను మోసం చేయడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచనల మేరకు మండల కేంద్రంలోని తాళ్ళపాడు సెంటర్‌లో వెంకటాపూర్ మండల రైతులతో మరియు పార్టీ నాయకులతో కలిసి రైతుల ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌ల తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా లింగాల రమణా రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరి రుణమాఫీ వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40 వేల కోట్లు ఎస్ఎల్‌బిసి లో చెప్పింది 49 వేల 500 కోట్లు, కేబినేట్‌లో చెప్పింది 30 వేల కోట్లు, మొన్న ప్రకటించింది 17900 కోట్లు, కానీ ఇప్పటి వరకు రైతులకు చేరింది మాత్రం కేవలం 7500 కోట్లు రూపాయలు మాత్రమేనని ఆయన తెలిపారు. ముందు చెప్పిన రైతుల లెక్క మాత్రం 47 లక్షలు రుణమాఫీ చేసింది మాత్రం 17934 కోట్ల 22 లక్షల రైతులకు మాత్రమేనని, మిగతా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి మాత్రం రుణమాఫీ చేశామని డ్యాన్స్‌లు చేస్తున్నారని, ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని మంత్రులు చెబుతున్నారని ఆయన వివరించారు. రైతులను మోసం చేస్తే బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీ, రైతు బంధు, ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేవారు. రైషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్‌కం ట్యాక్స్, పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటి సాకులు చెబుతూ కొర్రీలు, కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచిందని తెలిపారు. రైతు భరోసా ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరుతో రేవంత్ రెడ్డి, ఏసిన డ్రామా ఫేయిలయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కావేటి మల్లయ్య, జిల్లా సీనియర్ నాయకులు మల్క రమేష్, వెంకటాపూర్ పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమార స్వామి, భారాసా గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య, మాజీ సర్పంచులు మేడబోయిన అశోక్, గట్టు కుమారస్వామి, జగన్‌మోహన్ రావు, రహీమొద్దీన్, జ్ఞానేందర్, సమార్ల రాజమౌళి, చింతిరెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు పోశాల అనిత వీరమల్లు, దగ్గు ప్రభాకర్ రావు, జనగాం రవీందర్, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, మాజీ ఎంపీపీ అశాడపు దేవేందర్, నాయకులు ప్రభురెడ్డి, దాసరి రమేష్, గోవింద్ రాజ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ గిట్ల తిరుపతి, చిగురు దేవేందర్, వెంకటస్వామి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో మేడారం అడవులు



**అధికారుల సేవలతో ఈ అడవులకు ప్రత్యేకత వుంది**

**జంతువులకు నీటి నిల్వలు - ట్యాంకులు ఏర్పాటు, రాతి కట్టడాలు**

**కింది స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారుల కృషి**

**ఇంకా ఈ ఏరియా అడవుల ప్రగతి వెలుగులోకి రావాలి**

**అటవీశాఖ ఎఫ్‌డివో రమేష్ కుమార్**

**మేడారం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతమైన ములుగుజిల్లాలోని మేడారం అడవులకు ఓ ప్రత్యేకత ఉంది. గ్రామస్థాయి మండల స్థాయి వరకు ప్రతి అధికారి ఎంతో కృషి చేస్తున్నారు. అధికారుల సేవలతోనే ఈ అడవులు ఎంతో బాగున్నాయి. అటవీశాఖలో కొత్తగా వచ్చిన రమేష్ కుమార్ ఉన్నతాధికారిగా బాధ్యతలు చేపట్టారు. మేడారం అడవులను సందర్శించి పరిశీలిస్తున్నారు. నాలుగు రోజులుగా అడవుల్లో పర్యటిస్తూ చిలకలగుట్ట, ఆ ర్టీసీ వైజంక్షన్, జాతిరాళ్ల గుట్ట, జంపన్నవాగు ప్రాంతం ఏరియాల్లో పర్యటించారు. మొక్కల పెంపకం, పోడుభూముల పరిశీలన, జంతువుల కోసం ఏర్పాటు చేసిన చిన్న కుంటలు, రాతి కట్టడాలు చూసి అభినందించారు. చిన్న మొక్కల పెరుగుదలకు దోహదపడని వాటిని తొలగించాలి, మేడారం ఏరియాలో పెరుగుతున్న జంతువుల ఎదుగుదులకు

ఎంతో కృషి చేసిన ఎఫ్ఎస్ఓ లింగయ్య, మరొక ఇద్దరు బీట్ అధికారులు, బేష్ క్యాంపు సిబ్బంది ఎల్లవేళలా పనులు చేస్తున్నట్లు అభినందించారు. మహిళా విభాగంలో డిప్యూటీ రేంజర్‌గా పని చేస్తున్న కృష్ణవేణి మరో మహిళ ఎఫ్ఎస్ఓ స్వరూపరాణి సేవలు అభినందనీయమన్నారు. బేష్ క్యాంపు సిబ్బంది సైతం తోడుగా నిలిచి సేవలు చేస్తున్నారన్నారు. వేసవి మంటల్లో అడవులు కాలిపోకుండా మండలు ఆర్పడం చాలా కష్టమైన పనిగా ఉంటుంది. అయినప్పటికీ సాహసించి మండలను చెట్ల కొమ్మల ద్వారా ఆర్పడం వివిధ దినపత్రికలలో ప్రచురితమైన వార్తలను చూసి ఆనందించినట్లు తెలిపారు. మేడారం ఏరియా అడవులు అభివృద్ధిలోకి రావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మిగతా మండలాల్లో సైతం అడవుల అభివృద్ధికి కృషి చేయాలని వారి సేవలను కొనియాడారు. పై ఉన్నతాధికారుల అండదండలు ఎప్పటికీ ఉంటాయన్నారు.

## పాలిటెక్నికల్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త** పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి, అనంతరం ల్యాబ్‌లను పరిశీలించారు. పాలిటెక్నికల్ కళాశాల ఉపాధ్యాయుల యొక్క హాజరు పట్టిక, విద్యార్థుల యొక్క జరు పట్టికను పరిశీలించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు పాటించాలని, నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాలిటెక్నికల్ కళాశాలలో ఎన్నిక కంప్యూటర్లు అవసరం అని, కంప్యూటర్లు తర్వలో వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కళాశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కళాశాల ఆవరణంలో ప్లాంటేషన్ పై దృష్టి పెట్టిలని తెలిపారు. సెప్టెంబర్ 3వ శనివారం పరకాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, పూర్వ విద్యార్థులు జాబ్‌మేళాను ఉపయోగించుకొనేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. సాంకేతిక విద్యను అందరికి అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నికల్ పరకాల యొక్క ఆశయం, విద్యార్థులను ఉత్తమ ఇంజనీర్లుగా తీర్చిదిద్దాలని వారిని దేశ సమగ్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఘనంగా బొమ్మకంటి అర్జున్ సంతాప సభ

**అర్జున్‌కు ములుగు కళాకారులం అండగా ఉంటాం**

**కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న**



**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో దివంగత జానపద రచయిత బొమ్మకంటి అర్జున్ సంతాప సభ గోల్కొండ బుచ్చన్న ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులందరు పాల్గొని ఆటపాటలతో కన్నీటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చన్న మాట్లాడుతూ బొమ్మకంటి అర్జున్ గత 30 సంవత్సరాలుగా కళాకారునిగా అందరికీ సుపరిచితుడని, వరంగల్ శంకర్, సారంగపాణిలతో ఆడిపాడాడని అన్నారు. ములుగు ప్రాంతంలో మొట్ట మొదటి సుప్రీం మెగా లాంటి ఆడియో కంపెనీలలో అనేక పాటలు చేసిన సీనియర్ జానపద రచయిత, గాయకుడు అర్జున్ అని ఆయన తెలిపారు. బొమ్మకంటి అర్జున్ ఇటీవల అనారోగ్యంతో మరణించడాని, ఆ కుటుంబానికి కళాకారులంతా అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. అర్జున్ భార్య రిబ్కా సభలో పాట పాడి అందరినీ కంట తడి పెట్టించింది. ఈ కార్య క్రమంలో ముంజాల బిక్షపతి గౌడ్, పోలెపాక యాకయ్య, పోరిక సామ్యూల్ నాయక్, అజ్మీర వెంకట్రాం నాయక్, రాగుల శంకర్, రేలా కుమార్, మోతె రమేష్, కొడిమెల కిరణ్, గద్దల రాజేందర్, ప్యాడ్ రంజిత్, పొన్నం ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

*పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త*



పరకాల పట్టనంలో చిరంజీవి అభిమాన సంఘం నియోజకవర్గ అద్యక్షుడు బొచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బొచ్చు భాస్కర్ మాట్లాడుతూ ప్రజల కోసం బ్లడ్ బ్యాంక్ నెలకొల్పిన గొప్ప మానవతావాది, కరోనా సమయంలో ఎందరికో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహాయం చేసిన ఆపద్భాందవుడన్నారు. తెలుగు సినీ పరిశ్రమలో నెంబర్ వన్ స్టార్‌గా ఎదిగిన వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి అని అన్నారు. ఎంతో మంది హీరోలకి ఆదర్శంగా నిలిచిన ఒక గొప్ప వ్యక్తి అని తనదైన మంచితనంతో ఎంతో మంది సామాన్య ప్రజలకు సహాయం చేశారన్నారు. సినిమాలు, సేవలే కాకుండా రాజకీయాల్లో కూడా తనదైన గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు మెగాస్గార్ చిరంజీవి అని భాస్కర్ అన్నారు. ఒంటేరు శ్రావణ్, బొచ్చు రవికుమార్, మంద సురేష్, రామకృష్ణ, యాకుబ్, చిరంజీవి, సదానందం, ఆనంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# అన్నదాతలకు అండగా బీఆర్ఎస్ ధర్నా





**ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీలు చేయాలి**

**రుణ మాఫీలు జరిగేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం**

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సునీల్ కుమార్**

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ధర్నాలో భాగంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సె ంటర్‌లోగల తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి పాలాభిషేకం నిర్వ హించారు. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని తెలంగాణ తల్లిని వేడుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని, అన్నదాతలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని, రుణ మాఫీలు జరిగే వరకు రైతుల పక్షాన పోరాటాలు ఆగవని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఎలాంటి శరతులు లేకుండా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి, అధికారంలోకి వచ్చాక పూటకో మాట మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి మండల వ్యవసాయశాఖ అధికారి వేణుగోపాల్‌కు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రామనర్సయ్య, మాజీ సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నర్సయ్య, తూరం పద్మ, దన్నపనేని కిరణ్, భట్టు రమేష్, జాడి భోజారావు, దొడ్డా కృష్ణ, చిప్ప నాగరాజు, బాసాని శేఖర్, కాళ్ల రామకృష్ణ, చందా లక్ష్మీ నారాయణ, కొండగొర్ల తిరుపతి, ఇట్టెం నాగరాజు, గార రమేష్, గార ఆనంద్, కాత యాదగిరి, కమల, లక్ష్మణ్, శ్రీరామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక సామాజిక వైద్యశాలలో గురువారం హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించి ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్‌హెచ్‌ఓ డా.క్రాంతి కుమార్, సామాజిక వైద్యశాల సూపరింటెండెంట్ సురేష్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. లీ చంద్ర, మెడికల్ ఆఫీసర్ పావణి, ఫార్మసిస్టు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# రుణమాఫీపై దద్దరిల్లిన ధర్నా ....!



**రైతుల పక్షాన ఆందోళనకు దిగిన బీఆర్ఎస్**

**రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వంపై నినాధాలు**

**రైతులను దగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమా ..?**

**ఏజెన్సీ గ్రామాల్లో వేలసంఖ్యలో రుణమాఫీ కాని రైతులు**

**మొండివైఖరి అవలంభిస్తున్న బ్యాంకు అధికారులు**

**మేడారం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రైతులకు కావాల్సిన బ్యాంకు రుణాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా దద్దరిల్లింది. జిల్లాలోని ఈ మండలంలో రుణమాఫీకాని రైతులు కో కొల్లలుగా ఉన్నారు. రైతులకు దగాకోరు మాటలు చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాయని మచ్చగా మారుతుందంటూ బీఆర్ఎస్ మండల కమిటీ మండి పడింది. రైతుల పక్షాన గురువారం మండల పరిధిలోని గ్రామాలవారిగా కదిలి వచ్చారు. మండల కేంద్రంలో ఆందోళనకు దిగారు. జెండాలు చేతబట్టి ర్యాలీగా బయలు దేరిన మండల కమిటీ బస్టాండ్ వద్ద బైఠాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. మండల కమిటీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య అధ్యక్షతన ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ సీఎం తానా అంటే బ్యాంకు అధికారులు తందానా అంటూ రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు కళ్లు తెరిచి రుణమాఫీ కాకపోవడానికి కారణాలు తెలుసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు సైతం వత్తాసు పలుకడం ఏమాత్రం బాగోలేదన్నారు. ఇప్పటికైనా రైతుల పత్రాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఇరువైపులా వాహనాలు నిలిచాయి. వర్షం కురుస్తున్నప్పటికీ తడుస్తూ ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత దిడ్డి మోహన్‌రావు, మాజీ మండల ప్రెసిడెంట్ నూశెట్టి రమేష్, సీనియర్ నేత కొండూరు నరేష్ కుమార్, సీనియర్ నాయకులు జిలావత్‌ఖాన్, రామసాయం శ్రీనివాసరెడ్డి, సయ్యద్ హుస్సేన్, పాలకుర్తి రవీంధర్, భిక్షపతి, మేడారం నాయక్ బందెల తిరుపతి, యాలం విక్రమ్, కె. శేషగిరి, సీతయ్య, మాజీ సర్పంచ్ చిడెం బాబురావు, ఏఎస్ఐ చింత నారాయణ, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న పలు గ్రామాల నుండి రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు మానవ జాతి జీవన అంతర్భాగాలు

**-మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ**



**పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త** మొక్కలు మానవ జాతి జీవన అంతర్భాగాలని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంటుందని, అవి లేనిదే మానవ మనుగడ అసాధ్యమని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 50కి తగ్గకుండా వారి అమ్మ పేరు మీద మొక్కలు నాటారు. కామారెడ్డిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణంలో నాటుదాం ఒక చెట్టు- అమ్మపేరు మీద అనే కారనక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులుతో కలిసి మొక్కలు నాటారు. వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లులను గురవించేలా అమ్మపేరుతో ఒక మొక్క నాటి, దాని పరిరక్షణ బాధ్యత వహించాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఎట్ల పెంపకం అనివార్యమని, వాటి మనుగడ పట్ల ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి మొక్కలు నాటడానికి మించిన ప్రత్యామ్నాయం లేదన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భావితరాల వారు బాగుండాలంటే ఇప్పటి నుంచి మనం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంచుకోవాలన్నారు. నాటి ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. మొక్కలు నాటడం గొప్పతనం కాదు వాటిని సంరక్షించే బాధ్యత కూడా మనందరం తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత తరుణంలో ఎక్కడపడితే అక్కడ చెట్లు నరకడం వల్ల పర్యావరణం దెబ్బతినే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. అందుకే ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని మళ్లీ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు బిక్షపతి, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు టెక్నికల్ అసిస్టెంట్ సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ ఈజీయస్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

**రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి**

**గోవిందరావుపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు**

**లాకావత్ నరసింహనాయక్**



**గోవిందరావుపేట, ఆగష్టు 22, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండల కేంద్రంలో గురువారం తాహసీల్దార్ కార్యాలయంలో రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, బిఆర్యస్ పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, బిఆర్యస్ గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతుల రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 లోగా పూర్తి చేస్తానని చేతకాని హామీ ఇచ్చి గద్దెనెక్కారని అన్నారు. ఇప్పటివరకు కనీసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో 45 శాతం మంది రైతులకు కూడా రుణ మాఫీ చేయలేదన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పూర్తి రుణమాఫీ చేస్తే అది రైతులకు అందరికి చేసినట్టు అవుతుందా అని ఆయన అన్నారు. రైతుకు రుణం ఇచ్చే రోజున లేని నిబంధనలు రుణ మాఫీ చేసేటప్పుడు ఎందుకు అడ్డు వస్తున్నాయని ఉద్దేశపూర్వకంగానే నిబంధనల పేరుతో రైతుల రుణమాఫీని ఎగగొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు సరైన గుణపాఠం ప్రభుత్వానికి చెప్తారని రాష్ట్రవవ్యాప్తంగా ఉన్న 40 లక్షల మంది రైతులలో కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో 40% మాత్రమే రుణమాఫీ అయిందని, మిగతా 60% రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ సృజన్ కుమార్‌కు మెమోరాండ పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు పి మధుసూదన్ రెడ్డి, ఎ.హనుమంతరావు, మాజీ ఉపసర్పంచ్ గోవిందరావుపేట, మాజీ ఎంపిటీసి శ్రీనివవాసరావు, ఎస్. రవీందర్‌రావు, దేవా, రామ్‌చందర్, స్వరూప, మధు, రమేష్, డిఆర్ హేమాద్రి, కె.కృష్ణ, రవీందర్, రాణి బక్రుద్దీన్, రాజాలు, బొల్లం ప్రసాద్, ఎలంధర్, ఎం.ఎంకన్న, కనకయ్య, కృష్ణాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలు

## జిల్లా సంక్షేమ అదికారి జె.యం. స్వర్ణలత లెనినా



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో గురువారం నాడు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు సీతక్క ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆలీంకో హైదరాబాదు వారి సహకారంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను గుర్తించుట కొరకు శిబిరాన్ని గ్రామ పంచాయతీ పసర నాగారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.యం. స్వర్ణలత లెనిన జిల్లా సంక్షేమ అధికారిని ములుగుగ హజరై మాట్లాడుతూ గోవిందరావుపేట, తాడువాయి ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుట కొరకు అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను, గుర్తించుటకై రెండవరోజు శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు దూర ప్రాంతాల నుండి రావడం వారికి ఇబ్బంది అవుతుందని వారి సౌకర్యార్థమై రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా జిల్లాలో ప్రత్యేకంగా మూడు క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, ములుగు, పసర, ఏటునాగారం ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ శిబిరాలను ఉపయోగించుకొని దివ్యాంగులు అందరూ హాజరై వారికి అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను పొందాలని తెలిపారు. ఈ శిబిరంలో అర్హులైన దివ్యాంగులు అందరికీ అవసరమైనటువంటి పరికరాలను గుర్తించి ఆలెంకో సంస్థ ద్వారా వారికి అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఆలీంకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే వీల్‌చైర్స్, తోపుడు వీల్‌చైర్స్, వినికిడి మిషన్లను, ఉపకరణాలను దివ్యాంగులకు అర్హులైన వారికి అన్నీ, ఏరియాలా వారిగా అందిస్తున్నాము అని, అందరి వారు ఎవరైనా ఉంటే వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని ఆయో ఈ సందర్భంగా తెలిపారు.

**స్థానిక ఎమ్మార్వో సృజన్ కుమార్ మాట్లాడుతూ :**
ఆలింకు ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయక ఉపకరణాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఉపకరణాలు అందరూ ఉపయోగించుకోవాలని దివ్యాంగులకు సంబంధించిన ధృవీకరణ పత్రం మీ సేవలో దరఖఖాస్తు చేసుకొని ఉపకరణాలకు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి ఎంపీడీవో గోవిందరావుపేట మాట్లాడుతూ ఈ రోజు ఈ శిబిరానికి గోవిందరావుపేట, తాడ్వాయి మరియు ఇతర ప్రాంతాల నుండి దివ్యాంగులు రావడం జరిగిందని, సమీకరించడానికి సహకరించనటువంటిఅధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరానికి హాజరు కాలేకపోయిన వారు రేపు ఏటూరునాగారంలో మరొక శిబిరం ఉందని దానికి హాజరుకావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలీంకో సంస్థ ప్రతినిధి ఆశిష్ మాట్లాడుతూ దివ్యాంగులు 40 శాతం వైకల్యం పైబడినటువంటి వారికి మరియు 80% వైకల్యం పైబడినటువంటి వారికి ప్రత్యేకంగా గుర్తించి వారి వారి అవసరాలను బట్టి వారికి రకరకాల సహాయ ఉపకరణాలు నిర్ణయించి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా పసర గ్రామంలో సహాయ ఉపకరణాలను గుర్తించుటకు శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఈ శిబిరం ద్వారా ఈ పరిసర ప్రాంతాల్లోని అనేకమంది దివ్యాంగులు లబ్ది పొందుతారని తెలిపారు. అంతేకాకుండా ఈ రోజు రానటువంటివారు ఏటూరునాగారంలో మూడవ శిబిరం ఉన్నందున అందరూ మీ మీ పరిసర ప్రాంతాల్లోని దివ్యాంగులకు తెలియపరిచి రేపు ప్రతి ఒక్క దివ్యాంగులు హాజరయ్యేలాగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక సిడిపిఓ మల్లీశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, అలిమ్ కో సంస్థ ప్రతినిధులు, ఎంపి ఓ శరత్, ఎపిఓ ప్రసూనరాణి, ఎంపీయం నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరోణ విభాగం సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, అదేవిధంగా పసర గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ప్రగల్బాలకే రేవంత్ ప్రభుత్వం

## రైతునే మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించడం అవమానం

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్



**భీమదేవరపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :**
ఉత్తర ప్రగల్బాలతో రేవంత్ ప్రభుత్వం నడుస్తుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు ఎద్దేవా చేశారు. గురువారం రోజున ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల మండల సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీష్ బాబు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టెడు అన్నం పెట్టే రైతునే రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించి రాజీవ్ విగ్రహం పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించిన అవమానించినట్లని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీభాగంలో 48 వేల కోట్లు బడ్జెట్లో రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఆంక్షలు విధించి రుణమాఫీ చేయక రైతు నడ్డి విరుస్తున్నారని అన్నారు. రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా మహిళలకు 2500 రూపాయలు ఊసే లేదు అని గ్రహించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సమస్యలపై రైతులకు వెన్నంటే ఉండి ధర్నాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత, జడ్పిటిసి వంగ రవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంజిపి సంఘ సంపత్, మాజీ సర్పంచ్ సల్పాల తిరుపతి, దార్నా శ్రీనివాస్, ఏల్తూరు ప్రభాకర్, గద్ద కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ రజనా చారీ, మాజీ ఎంపిటిసి జయంత్ మాడుగుల అశోక్ తదితర బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశంతో కట్టమ్మకు న్యాయం

## వార్తకు స్పందన

## వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

## వృద్దురాలును తీసుకెళ్లిన కుమారుడు కత్తి వెంకన్న

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఓ వృద్ధురాలును కుమారుడ పోషించకుండా నిర్లక్ష్యం చేయగా, వార్త దినపత్రిలో అయ్యో గట్టమ్మ అనే శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది. ఈ కథనం చూసి చలించిపోయిన ములుగు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను తగిన చర్యకై ఆదేశించారు. దీనితో కదిలిన అధికారులు గ్రామానికి చేరుకొని ఆమె దీన పరిస్థితిని చూశారు. వైద్యుడి చేత పరీక్షలు జరిపించారు. గ్రామంలోని కులపెద్దలు పంచాయతీ చేసి గట్టమ్మను పోషించాల్సి న బాధ్యత ఉందని, ఈ రోజు నుండి కుమారుడు వెంకన్న బాధ్యతగా తల్లిని తీసుకెళ్లి పోషించాలని తీర్మాణం చేశారు. అందుకు కత్తి వెంకన్న, అతని భార్య సమ్మతం తెలిపి, తన తల్లి కత్తి కట్టమ్మను పోషణార్థమై ఇంట్లోకి తీసుకెళ్లారు. ఈ రోజు నుండి తన తల్లిని పోషిస్తానని పెద్ద మనుషుల ముందు కట్టమ్మ కుమారుడు వెంకన్న హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో ములుగు డీపీఆర్ఓ ఎమ్డీ. రఫీ, వైద్యులు, గౌడ కుల పెద్ద మనుషులు, గ్రామస్థులు ఉన్నారు. కాగా తన తల్లికి జరిగిన న్యాయంలో చొరవ చూపిన కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులకు కట్టమ్మ కుమార్తెలు కృతజ్ఞతలు తెలిపారు.



# విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్స వ్‌టోప్పో



**మహబూబాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త**
వర్షాకాల సీజన్‌లో ప్రబలే విషజ్వరాల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్స వ్‌టోప్పో అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి సంబందిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నాలుగు మున్సిపాలిటిల పరిధిలో గ్రామస్థాయిలో విషజ్వరాలు డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాదులు ప్రబలకుండా వైద్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామస్థాయిలో ఉన్న ఉద్యోగులు సమన్వయంతో కలసి పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రతి 15రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని పరిశుభ్రత పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు నిత్యం వసతిగృహాలను తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలన్నారు. విషజ్వరాలు, సీజనల్ వాద్యలపై సమాచారం కొరకు హెల్ప్‌డేస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 9676621992 నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్యసేవలు పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, డిఈవో రామారావు, సిపిఓ సుబ్బారావు, ట్రైబల్‌వెల్ఫేర్ డిడి సైద, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, మున్సిపల్ కమిషనర్లు, ప్రిన్సిపల్స్, ఎంపిడివోలు, వైద్యాధికారులు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.

# కాలిన ట్రాన్స్‌ఫార్మర్...

## పట్టించుకోని అధికారులు..

## ఎండిపోయిన పొలాలు...

## లబోదిబో మంటున్న రైతులు....

**చిట్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**
మండలంలోని నైన్‌పాక గ్రామంలో గత నెల రోజుల క్రితం రైతుల పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. మరమత్తు లు చేయాలంటు రైతులు తమ పంట పొలాలను కాపాడు కునేందుకు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల కు మొరపెట్టుకున్నప్పటికి ఏలాంటి ప్రయోజనం లేదు. పర్యవసనంగా తమ పంట పొలాలు ఎండిపోయాయని మాజీ సర్పంచ్ తోట్ల లక్ష్మీ ఐలయ్య, మరికొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభంలోనే వారి నార్లు పోసుకొని పొలాల్లో నాటినట్లు చెప్పారు. వారికి నీరు పెట్టే సమయంలో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయిందని పేర్కొన్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఈ విషయాన్ని పలుమార్లు విన్నవించుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లనుండి ఇప్పటివరకు ఏలాంటి స్పందనలేదని, దాటవేసే ధోరణి మినహా తమ ట్రాన్స్ ఫార్మర్ మరమత్తులు చేపట్టలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఇవ్వాలని కోరినప్పటికి స్టాకు లేదని సాకుతో దాటవేస్తున్నారని రైతులు మండిపడ్డారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకొని, ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చి తమ పంట పొలాలను కాపాడాలని రైతులు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.





# వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో వర్గపోరు

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** వరంగల్ తూర్పు నియోజవర్గంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆకస్మికంగా పర్యటించారు. 22వ డివిజన్ పోచమ్మమైదాన్ ప్రాంతంలోని పోచమ్మ గుడిలో శ్రావణమాసం సందర్భంగా బోనాల పండుగకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారు. గత కొంతకాలంగా రోడ్డు పక్కన గుడికి వెళ్లే దారిలో జీవనోపాధికై డబ్బాలను వేసుకొని కొంతమంది చిరువ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కాగా బోనాల పండగ సందర్భంగా భక్తులకు వెళ్లే దారిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని బోనాల జాతర వరకు తమ వ్యాపారాలు నిలిపివేయాలని బల్దియా సిబ్బందితో తెలపడం జరిగిందని దీంతో సుమారు పది రోజుల వరకు చిరు వ్యాపారులు వారి వ్యాపారాలు నిలుపుదల చేసి మరల ప్రారంభించారని కొంతమంది ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీంతో బల్దియా అధికారులకు సమాచారం అందించగా వారు మంగళవారం తెల్లవారుజామునే పోచమ్మ మైదాన్‌కు చేరుకోగా పోచమ్మ గుడి దారికి రోడ్డు పక్కన ఉన్న డబ్బాలను తొలగించారు. ఇక అక్కడి నుండి డబ్బాలు తొలగించడంపై రాజకీం షురూ అయింది. ఈవిషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వెంటనే సంఘటన స్థలలానికి చేరుకొని డబ్బాలు తొలగించిన వారిని పరామర్శించడం చర్చనీయాంశమైంది. కాగా ఇట్టి విషయాలను 22వ డివిజన్ కాంగ్రెస్ కాంటెస్ట్ కార్పొరేటర్ అయిన సయ్యద్ వసీం నేరుగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధరరావు దృష్టికి తీసుకు వెళ్ళగా వారు గురువారం ఉదయం పోచమ్మ మైదాన్‌కు చేరుకొని జీవనోపాధి కోల్పోయిన సుమారు 11 మందిని పరామర్శించి వారికి 3 వేల ఆర్థిక సాయం అందజేసి భరోసా కల్పించి మీకు త్వరలోనే మళ్లీ మీ వ్యాపారాలు చేసుకునేలా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీరు ఓ బిసి నాయకుడు అయి ఉండి పేద ప్రజలకు అన్యాయం చేస్తావా అని ప్రశ్నించారు. గతంలో నేను ఏకగ్రీవంగా గెలిచినని పార్టీ మారడంతో రాజీనామా చేశానని గుర్తు చేశారు. ప్రస్తుతం నువ్వుకూడా బి.ఆర్.ఎస్. ఎపార్టీ పరంగా గెలిచి ఇటీవల కాంగ్రెస్ పార్టీకి మారావు.. మీకు దమ్ముంటే రాజీనామా చెసి మళ్లీ గెలవాలని సవాల్ చేశారు. స్థానికంగా ఒకే పార్టీలో ఉన్నప్పుడు ఇలాంటి పనులు మూనుకోవాలని హెచ్చరించారు. లేనని పక్షంలో

## ఎమ్మెల్సీ వర్సెస్ మాజీ ఎమ్మెల్సీ

## డబ్బాలను తొలగించడం పై రాజకీయం వివాదం

## నమ్మిన పేదలకు కార్యకర్తలకు అండగా ఉంటా

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధరరావు

మీరు పేదలకు ఇబ్బందులు కలిగించే అంశాలతో అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. వరంగల్ తూర్పు లో కొండా ప్రభుత్వం నడుస్తుందని కొండా దంపతులు ఉన్నంతవరకు ఎవరికి అన్యాయం జరగనివ్వమని ప్రజలకు స్పష్టం చేశారు. తదనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తూ నరపజా సంక్షేమం శ్రేయస్సే పరమావధిగా ప్రజల సమస్యలను సావధానంగా వింటూ కొండా మురళీగారు సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





వరంగల్ వార్త

## కాళోజి కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా సత్వరం పూర్తి చేయాలి

### కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త**

కాళోజి కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా సత్వరమే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులను కలెక్టర్ జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్వినితానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేసేందుకు అదనంగా ఎక్కువ మంది కూలీలను ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ భీమ్రావు, కూడా పీవో అజిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్

### సీ.పి.ఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు సుదర్శన్

**నడికూడ,ప్రభాతవార్త:**

విద్యార్థులకు విద్యాబోదన పాటు వారికి నిత్య జీవితంలో ఉపయోగపడే పరిజ్ఞానం పెంపొందేలా ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌తో విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం వేస్తున్న చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న ప్రాదానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం పాఠశాలలో గుండె కొట్టుకోవడం ఆగిపోయినపుడు చేసే ప్రాథమిక చికిత్స కార్డియో ఫెల్మినరీ రిసోసియేషన్ (సీపిఆర్) పై అవగాహన కల్పించారు. కరోనా తర్వాత వయసుతో సంబందం లేకుండా వస్తున్నటువంటి గుండె జబ్బులపై వివరణ ఇస్తూ హఠాత్తుగా గుండె కొట్టుకోవడం ఆగిపోయినపుడు చేసేటువంటి ప్రథమ చికిత్స సీపిఆర్‌పై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్పించడం జరిగింది.సీపిఆర్‌లో చేసేటువంటి పద్దతులను విద్యార్థులకు నేర్పించారు.ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు నేర్చుకున్నవంటి విషయాలను జీవిత కాలం గుర్తుపెట్టుకుంటే సందర్భం వచ్చినపుడు ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన అన్నారు.




## రుణమాఫీపై నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

రుణమాఫీ పథకంలో మాఫీ కానీ రైతులు మండలాలు, జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లతో దరఖాస్తులు సమర్పించిన రైతుల వివరాలను అప్లోడ్ చేసిన వాటిని త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్స్‌తో రుణమాఫీపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులు ఈ హెల్ప్ ప్రక్రియని, దానికి ఆఖఱి తేది అంటూ లేదని అన్నారు. నేటి నుంచి నాలుగు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి హెల్ప్ డెస్క్‌లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు షెడ్యూలు తయారు చేసుకొని దాని ప్రకారం ఏ గ్రామం వెళుతున్నారు. ముందుగానే ఆ గ్రామంలోని రైతులకు తెలియజేసి వారిని ఒక ప్రదేశమునకు రప్పించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, బ్యాంక్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## భద్రకాళి దేవాలయ మాడవీధుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి



కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త**

భద్రకాళి దేవాలయం మాడ వీధుల నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మాడవీధుల సత్వర నిర్మాణం కొరకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాల్సిందిగా అధికారులను కోరారు. భద్రకాళి ట్యాంకులో ఎక్కువ నీరు నిలువ ఉంచుటకు చెరువులలో మట్టిని పూడిక తీసేందుకు చర్యలు సూచాలని సూచించారు. భద్రకాళి చెరువును ఖాళీ చేయవలి ఉంటుందని అధికారులు తెలిపారు. ఖాళీ చేసే కార్యక్రమాన్ని నవంబర్లో ప్రారంభించి త్వరతగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీవాకడే, ఇరిగేషన్ కుడా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫి చేయాలంటూ ధర్న

**ములుగు క్రైమ్ (వెంకటటాపురం) ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా, వెంకటాపురం మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై బయట ఇంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అందరు పాల్గొని పెద్ద ఎత్తున రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయాలంటూ కాంగ్రెస్ డాండాం అంటూ నినాదాలు చేశారు. బిఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు గొడవర్తి నరసింహామూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పదివేల రూపాయల రైతు బంధును 15000 రూపాయలు ఇస్తానని చెప్పి ఈ రోజుతీరా చూస్తే 15000 కాదు కదా ఉన్న పదివేలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి తెలంగాణ రాష్ట్రంలోని రైతులు మోసపోయారని రాష్ట్రంలోని రైతులకు రైతు బంధు ఇస్తే లక్ష కోట్ల పైసిలకు అవుతుంది గనుక దానిని కప్పి పుచ్చుకోవడం కొరకు 30 వేల కోట్లతో రుణమాఫీ చేసి చేతులు దులిపేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీ 15000 రూపాయలు రైతు బంధు ఇవ్వాలని ఇవ్వకపోతే దశలవారీగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు గంప. రాంబాబు మాట్లాడుతూ రుణమాఫీ గురించి రాష్ట్రంలోని మంత్రులు ఒక రోజు ఒక మంత్రి 30 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినామ్ అని మాట్లాడుతుంటే మరొక రోజు మరో మంత్రి 18000 కోట్ల రూపాయలు చేసామని మరోలాగా మాట్లాడే పరిస్థితి మంత్రులు మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9 నాడు ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని ఎన్నికలలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు చూసేనత దఫఫాలుగా కూడా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసే పరిస్థితి లేదు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, ఉద్య నాయకులు చిడెం రవికుమార్, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్, సీనియర్ నాయకులు ముడుంబా శ్రీనివవాస్, పుల్లగుమ్మి, సంటి, మాజీ సర్పంచులు పూనెం శ్రీదేవవి, పూజారి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సున్నం సాంబశివరావు, యూత్ అధ్యక్షులు నాని, మాజీ పాలక సభ్యులు కిరణ్, గడ్డం వివేక్, జానకమ్మ, శివాజీ యాదవ్ చిటెం రవవి, చలమయ్య, వేల్పూరి రవవి, తుమ్మ రామకృష్ణ, చిట్టిబాబు, మల్లేష్, కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో సన్మానం

చెన్నారావుపేట, ఆగస్టు 22, (ప్రభాతవార్త



జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండల సీనియర్ సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిద్దార్థ గురుకుల విద్యాలయం నందు గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో చెన్నారావుపేట గ్రామానికి చెందిన వయోవృద్ధురాలు అంద్ర లక్ష్మయ్య(92)కి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల వ్యవస్థాపక దంపతులు కంది గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వారి పోషణతో పాటు ఆరోగ్య పరిరక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు నరసింహచారి, తాళ్లపల్లి కొమ్మాలు, వరంగంటి మల్లయ్య, కంది నారాయణరెడ్డి, ముత్యం సాంబయ్య కూతురు సమ్మిరెడ్డి హంస నర్సయ్య, భాగయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు టెక్నాలజీస్‌పై అవగాహన సదస్సు


చెన్నారావుపేట, ఆగస్టు 22, (ప్రభాతవార్త



స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఐఈఈఈ ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్, హైదరాబాద్ సెక్షన్ ప్రవేశపెట్టిన టెక్ గర్ల్స్ కార్యక్రమాన్ని స్థానిక చెన్నారావుపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాయలంలో ఆధునిక టెక్నాలజీపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గురుకులం 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆధునాతన టెక్నాలజీ అయిన సైబర్ సెక్యూరిటీ, ఏఐఎస్ఎల్, ఐఓటీ నాటో టెక్నాలజీ గురించి అవగాహన కల్పించి ఇఓట్ ప్రాజెక్టు ప్రదర్శించి వాటిని ఇంటిలో, పంట పొలాల్లో ఎలా వాడుకోవాలో క్లుప్తంగా వివరించారు. స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి దాని నుండి ఎలా కాపాడుకోవాలి వ్యక్తిగత సమాచారం పోటీలను సోషల్ మీడియాలో పెట్టడం వలన కలిగే సమస్యలను ప్రమాదం గురించి అవగాహన కల్పించారు. కొన్ని ఎలక్ట్రానిక్ అండ్ ఐఓటి కిట్లను స్కూల్లో డొనేషన్ చేశారు. పాల్గొన్న విద్యార్థులకు క్విజ్ నిర్వహించి దానిలో గెలుపొందిన వారికి బహుమతులను కళాశాల ఐఈఈఈ వై అడ్వైజర్ డా.సంధ్యారాణి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, డా.ఎస్.గౌతమి, శ్రీధర్, స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.జ్యోతి, టీచర్స్, ఐఈఈఈ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 22, (ప్రభాతవార్త



మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఊరటి శ్రీనివాస్‌రెడ్డి కూతురు ఆధ్యారెడ్డి–దిలీప్‌రెడ్డిల వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి, కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, నాయకులు పూల్‌సింగ్, ఉపేందర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 22, (ప్రభాతవార్త

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం జడ్పీహెచ్ పాఠశాలలో గురువారం వన మహోత్సవంను పురస్కరించుకొని నాటుదాం ఒక చెట్టు అమ్మపేరు మీద మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సుశీల, విజయలక్ష్మి, అహ్మద్ అజీజ్, రజిని, అరుణ, కరుణ, మహేష్, సంధ్యారాణి, నిజాముద్దీన్, ఐలయ్య, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉనికిని చాటుకోవడానికి బిఆర్ఎస్ నాయకుల ధర్నా

నర్సంపేట, ఆగస్టు 22, (ప్రభాతవార్త



ఉనికిని చాటుకోవడానికి టిఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తున్నారని పది సంవత్సరాలలో రైతులపై లేని ప్రేమ ఇప్పుడు దేనికని సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేని టిఆర్ఎస్ నాయకులు ఎనిమిది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రునమాఫీపై రాజకీయం చేయడం వారి రాజకీయ దివానాపూర్తనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రెండు లక్షల రుణమాఫీని ఓర్వలేని టిఆర్ఎస్ నాయకులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉంది. గత పది సంవత్సరాలలో రైతులు ఆరుగాలం కష్టపడి సంపాదించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా బిఆర్ఎస్ నాయకులు రైస్ మిల్లులతో కుమ్మక్కై బస్తాకు ఐదు కిలోల చొప్పున తరుగు తీసి రైతులను నిండా ముంచింది. ఈ బిఆర్ఎస్ నాయకులు కాదా అని ప్రశ్నిస్తున్నారు. అలాగే గోనె సంచుల విషయంలో కోట్లాది రూపాయలు స్కామ్ చేసి కూడబెట్టుకున్న బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం చూస్తే విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చేసి తీరుతుందని రేవంత్‌రెడ్డి చేస్తున్న ఈ పని పనిపాట లేని బిఆర్ఎస్ నాయకులు రోడ్లపకి వ్చి ధర్నాలు చేయడం ఎవరి తెలంగాణ రైతులు గమనించాలని ఇటువంటి చిల్లర నాయకులను గ్రామాలకు వచ్చినప్పుడు రైతులు తగిన బుద్ధి చెప్పాలన్నారు.

## ఆచార సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### -అక్కల్‌చెడ తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, ఆగస్టు 22, (ప్రభాతవార్త



తరతరాలుగా వస్తున్నటువంటి ఆచార సాంప్రదాయాలను కాపాడుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు హర్యానాయక్‌తండాలో గురువారం సాయంత్రం జరిగిన తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. తండాకు చెందిన యువతులు బతుకమ్మలను చేతబూని సందడి చేశారు. కోరిన కోరికలు నెరవేర్చాలంటూ వారు మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే డప్పు చప్పుల్లు నృత్యాలతో తండాలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి సాంప్రదాయ బద్ధంగా వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషమన్నారు. గిరిజన ఉత్సవాలకు సంఘాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేరుగు రాజేందర్, పులుచేరు రాజేందర్, గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ వీరన్ననాయక్ తదితరులు ఉన్నారు.

## మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 22, (ప్రభాతవార్త



మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం నాటుదాం ఒక చెట్టు అమ్మపేరు మీద కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి రక్షించుకునే బాధ్యత మనపై ఉందన్నారు. అనంతరం వందన గార్డెన్‌లో రోడ్డుకు ఇరు పక్కల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## వీరమరణం పొందిన కలం యోధుడు షోయబుల్లాఖాన్

### -మరిపెడలో ఘనంగా 76వ వర్ధంతి వేడుకలు

మరిపెడ,ఆగస్టు22,(ప్రభాతవార్త



పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి వీర మరణం పొందిన కలం యోధుడు సోయబుల్లాఖాన్ అని టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధసిరి రవి, మండల అధ్యక్షుడు ఎస్.కె సత్తార్‌పాషాలు అన్నారు. గురువారం మున్సిపాలికేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో షోయబుల్లాఖాన్ 76వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు షోయబుల్లాఖాన్ బాహ్యప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడని మత దురహంకారానికి వ్యతిరేకం అన్నారు. ఆయన స్పూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు. అనేక బెదిరింపులు వచ్చినప్పటికీ అక్షరమే ఆయుధంగా చేసుకొని ప్రజల్లో చైతన్యం కల్పించారన్నారు. షోయబుల్లాఖాన్ జీవితాన్ని నేటి తరాలకు తెలియజేసే విధంగా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు గాడిపల్లి శ్రీశైలం, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్‌పాషా, యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, జర్నలిస్టులు శ్రీనివాస్, వేణు, గోవర్ధన్, బి.నాగేందర్, నాగరాజు, ఉపేందర్, సంజీవ్, శ్రీను, నాగరాజు, శ్రీకుమార్, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీశైలం, రవి, ప్రవీణ్, చారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12వేలు ఇవ్వాలి

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య

మరిపెడ,ఆగస్టు22,(ప్రభాతవార్త



వ్యవసాయ కార్మికులందరికి ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ప్రజలను నమ్మబలికించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హామిని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్నలు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బుర్హాన్‌పురంలో గ్రామీణ శ్రామికుల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెక్కల కష్టంమీద ఆధారపడి రోజుకు 8నుండి10గంటల వరకు ఎండనక, వాననకా శ్రమిస్తున్న వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ.600ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కావోస్తున్నా నేటికి ఎన్నికల వాగ్దానాలు అమలు కాలేదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రెండు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతన జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. నాయకులు లక్ష్మారెడ్డి, లచ్చమ్మ, రాములు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికి రుణమాఫి వర్తింపచేయాలి

కురవి,ఆగస్టు22,(ప్రభాతవార్త

రాష్ట్రంలో రుణాలు తీసుకున్న రైతులందరికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ వర్తింప చేయాలని టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు గురువారం మండలకేంద్రంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని చేతల్లో శూన్యం అన్నారు. రుణమాఫికి ఇప్పుడు అనేక కొర్రిలు చూపెడుతూ రుణమాఫి చేయట్లేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎలాంటి షరతుల్లేకుండా వెంటనే రైతు రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి పిచ్చిరెడ్డి, కొనతం విజయ్, దొడ్డ గోవర్ధన్, పద్మానర్సింహారావు, చిన్నం భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలి

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటిఆర్ పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం రైతులందరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి ధర్నా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, మండల అధ్యక్షుడు, నామాల సత్యనారాయణ, డా.లెక్కల విద్యాసాగర్, మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఎలాంటి ఆటంకాలు లేకుండా అందరికీ రెండు లక్షల రుణమాపీ వెంటనే చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసిఆర్ మీద అనుచిత వాఖ్యలను వెంటనే వెనకకు తీసుకోవాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎండి పాషా, దేవోజు తిరుమల సదానందం, గందె రజిత, చంద్రమౌళి, రామసాయం శ్రీదేవి, సుధాకర్‌రెడ్డి, ముఖ్య నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ, రాములు, క్లస్టర్ ఇంచార్జిలు మచ్చిక నర్సయ్య, మోటూరి రవి, తాళ్లపెల్లి, రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, కడారి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:**బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధికారి కేటిఆర్ పిలుపు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశం మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని శనిగరం క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ, రైతుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంతో పాటు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ మండలంలోని కేవలం 35 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఆంక్షలు పెట్టి రైతులను మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం



బాదాకరమన్నారు. అందరికి అన్నంపెట్టే అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పడంతో పాటు తక్షణమే ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎన్నికలకు ఇచ్చిన హామి ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇంచార్జిలు గందె శ్రీనివాస్‌గుప్తా, హింగ్లె శివాజీ, పార్టీ ప్రచార కార్యదర్శి దండు శ్రీధర్, ఆకుల సాంబారావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి మోహన్‌రావు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు, పోలీస్ సిబ్బంది ధర్నా వద్దకు చేరుకొని నాయకులు, రైతులతో మాట్లాడి ధర్నా విరమింప చేశారు. అంతకు ముందు ఈ ధర్నాతో జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడి స్థంబించాయి.

**ఖానాపురంలో.....:**కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ పూర్తి స్తాయిలో ఆంక్షలు పెడుతూ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంపై, తెలంగాణ తల్లి విగ్రహంపై అనుచిత వాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేటిఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహం పట్ల అవమానకరంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరుపై తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం రైతులకు రుణమాఫీ కాకపోవడంపై ఖానాపురం మండల కేంద్రంలో భారీ ధర్నాను చేపట్టారు ఈ సందర్భంగా మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం రైతులకు రునమాఫీ అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆంక్షలు పెడుతూ రాష్ట్రంలో సగం మందికి కూడా అమలు చేయకపోడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోతు సదర్‌లాల్, సొసైటి డైరెక్టర్ అబోతు అశోక్, సొంటి లక్ష్మణ్, మేకల కుమారస్వామి, బాషబోయిన రాజు, మాజీ సర్పంచ్‌లు కాస ప్రవీణ్‌కుమార్, తక్కలపల్లి బాబురావు, గుగులోతు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో.....:రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేసి రైతులను ఆదుకోవాలని మండలంలోని గిర్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతు భరోసా ఎకరాకు 15 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలన్నారు. ఈ రాస్తారోకోతో వాహనాలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు చొరవతో ధర్నా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాఈ మార్కెట్ కమిటీ చర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎన్ఆర్ఐ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మండల పార్టీ అద్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, పిండి కుమారస్వామి, మోర్తాల రాజు, మోడెం విద్యాసాగర్, మేర్గు రాంబాబు, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, యుగేందర్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, రవీందర్‌నాయక్, రంగారావు, శోభన్ బాబు, రవీందర్, పల్లె రమేషన, జనార్ధన్‌రెడ్డి, జంగిలి రవి, రఘు, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....:**రైతుల రుణమాఫీపై ఆంక్షలు ఎత్తివేయాలని గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేశారు. నెక్కొండ నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయాలన్నారు. సగం మందికి కూడా రుణ మాఫీ రాలేదన్నారు. రైతులకు రుణమాఫీ అయ్యేంత వరకు రైతుల పక్షంగా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పత్తినాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, జయ జనార్ధన్, బోడ మురళి, మూడు రమేష్, సుదర్శన్, దేవ్‌సింగ్, జంగిలి కిరణ్, రాజేందర్, సాగర్, రాజు, పసునూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## విద్యార్ధులకు బేస్‌లైన్ పరీక్షలను నిర్వహించాలి

**-జిల్లా ఆకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సృజన్‌తేజా**

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలంలోని పలు పాఠశాలలను జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజా ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. చెన్నారావుపేట హైస్కూల్ ప్రాథమిక పాఠశాల కేజీబీవీ పాఠశాల ప్రాథమిక పాఠశాల ఖాదర్‌పేట పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భనలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు బేస్ లైన్ పరీక్షను తప్పకుండా నిర్వహించి వారి అభ్యాసన సామార్థ్యంను పరీక్షించాలి. నవంబర్‌లో ఎన్.సిఈఆర్‌టి వారు నిర్వహించబోయే న్యాస్ పరీక్షకు 3వ, 6వ, 9వ తరగతి విద్యార్థులను పరీక్షకు సంసిద్ధం చేయాలని తెలిపారు. అలాగే న్యాస్ పరీక్ష మాక్ టెస్టను మన రాష్ట్రంలో ఆగస్టు 31 సెప్టెంబర్ 30 మరియు నవంబర్ 8న మూడు విడతల్లో నిర్వహించడం జరుగుతుంది కావున విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మనుపాటి పాపమ్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జ్యోతి, ఇంద్రసేనరెడ్డి, కిషోర్, రజిని, అనుపమ, శ్రీనివాస్‌రెడ్డి, సూరయ్య, వెంకటేశ్వర్లు, దేవిక, తేజస్వి, సీఆర్పి, సంపత్, ఆఫీస్ సిబ్బంది క్రాంతి, రాజశేఖర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ అధికారులకు ఘన సన్మానం

నల్లబెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఇటీవల బదిలీపై వచ్చిన ఐసిడిఎస్ అధికారులను గురువారం ఎంపిడివో కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నల్లబెల్లి, దుగ్గొండి మండలాల అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక ప్రాజెక్టు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపివో మధురిమ, ఏసీడీపీవో హేమలత, ఎల్‌డీసీ రమాదేవిలను అంగన్వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. రెండు మండలాల అంగన్వాడీ టీచర్లు తదితంరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఏడిఏగా దామోదర్‌రెడ్డి

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



నర్సంపేట డివిజన్ వ్యవసాయాధి కారిగా దామోదర్‌రెడ్డి గురువారం విధుల్లో చేరారు. ఇంతకాలం నర్సంపేట ఇంచార్జి ఏడిఎగా నగేష్ వ్యవహరించారు. హన్మకొండ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న దామోదర్‌రెడ్డి బదిలీపై నర్సంపేటకు వచ్చారు.

## రసాయన శాస్త్ర అధ్యాపకుడు భద్రుకు సన్మానం

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో పనిచేస్తున్న రసాయన శాస్త్ర అధ్యాపకులు భూక్య భద్రుకి రసాయన శాస్త్రంలో పరిశోధనకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో డా.భూక్య భద్రును కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా అభినందించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కొంకపాక గ్రామానికి చెందిన డా.భద్రుప్రస్తుతం నర్సంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగంలో సహాయక అచార్యులు(అసిస్టెంట్ ప్రొఫేసర్)గా పనిచేస్తున్నారు. డా.జి.హనుమంతు పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ సింథసిస్ అండ్ బయోలాజిక్ యాక్టివిటీస్ ఆఫ్ నావెల్ ఫ్యూచజ్డ్ పిరిడీన్ హెటిరో సైకిల్స్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ న్యూ సింథటిక్ మెథడాలజీస్ అనే అంశంపై తన సిద్దంత గ్రంధాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బైరి సత్యనారాయణ, డా.కందాల సత్యనారాయణ, ఎమ్ఎమ్ కే.రహీమోద్దిన్, డా.రాంబాబు, ఎస్.కమలాకర్, డా.ఎమ్‌సోమయ్య, డా.జె.రాజీరు, ఎస్.రజిత, ఆర్.రుద్రాణి, డా.డి.సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉత్సవాలకు ప్రతీక తీజ్‌పండుగ

నల్లబెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

లంబాడ గిరిజన సోదరుల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బజ్జుతండా గ్రామంలో గురువారం లంబాడ గిరిజనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే దొంతి ముఖ్య అతిథిగా హాజరై వారి సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమైన భారతదేశంలో అన్ని సాంప్రదాయాలను గౌరవించడమే అసలైన దేశభక్తి అని ఆయన పేర్కొన్నారు. అనంతరం లంబాడ మహిళలు వేసిన నృత్యాలు ఎమ్మెల్యే దొంతికి ఆనందాన్ని కలుగజేశాయి. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, గుండ్లపహాడ్ మాజీ సర్పంచ్ కద్దూరి కట్టయ్య, స్థానిక నాయకులు కిషణ్, కర్ణాకర్‌రెడ్డి, తదితర నాయకులు, లంబాడ గిరిజన మహిళలు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# వారం రోజుల్లో వనమహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

రానున్న వారం రోజుల్లో వనమహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వన మహోత్సవంపై అటవీ, డిఆర్డీఏ, ఉద్యాన, వ్యవసాయ, పోలీస్, ఎక్సైజ్, సింగరేణి శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం 26 లక్షల 130 మొక్కలు నాటాలని లక్ష్యం కేటాయించగా ఇప్పటివరకు 21 లక్షల 721 మొక్కలు నాటారని, మిగిలిన లక్ష్యాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికి 6 మొక్కలు నాటేందుకు పంపిణీ చేయాలని, మొక్కలు పంపిణీ వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వనమహోత్సవంలో వెనుకంజలో ఉన్నామని, వారంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్క లెక్క పక్కాగా ఉండేందుకు జియా ట్యాగింగ్ చేయాలని, అటవీ



పోర్టల్ అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్ చెరువులు, కాలువల్లో ఈత మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీ అధికారి వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఉద్యాన అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డిఎస్పీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనిషి మనుగడకు మొక్కలు చాలా అవసరమని అన్నారు. మొక్కలు ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరు తమ తమ జీవితంలో జరిగే శుభకార్యాలకు గుర్తుగా తప్పకుండా ఒక మొక్కను నాటాలని సూచించారు. మొక్కలు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో మార్పులు వస్తున్నాయని మొక్కల ఆవశ్యకతను తెలియచేసేందుకే నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐడిఓసి కార్యాలయ ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర వెంకటేశ్వర్లు, డిఆర్డీవో నరేష్, అదనపు డిఆర్డీవో వసుమతి మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త

రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ధర్నా కార్యక్రమంను చేపట్టారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మాజీ జడ్పీ చైర్ పర్సన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయమంటే బ్యాంకు ఆధార్ లింక్ కాలేదని, రేషన్‌కార్డు లేదని పలు కారణాలు చూపుతూ వేలాది మంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా తక్షణమే ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సోంత పార్టీ ఎంఎల్ఎలకు రుణమాఫీ చేసి రైతులకు మాత్రం చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## సీఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త



కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో గురువారం గనుల వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంపేటి రాజయ్య మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలను ఇప్పటికి వరకు ప్రకటించ లేదని అన్నారు. ప్రతి ఏటా మాదిరిగా కార్మికులకు లాభాలలో వాటాను 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో 2011లో చేసుకున్న ఒప్పందం ప్రకారం అలవెన్స్ లపై ఐటీ మాఫీ చేయాలని కోరారు. ఈ ఒప్పందంను అమలుచేయనందున సింగరేణి కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగినప్పటికి ఇప్పటి వరకు స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించనందున కార్మికుల సమస్యలు అనేకం పరిష్కారం లభించటం లేదన్నారు. కేటికే 1వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నాయకులు పి శ్రీనివాస్, కే ఏసుబాబు, టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గని మేనేజర్‌ను కలసిన నాయకులు

భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త



సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన నాయకులు గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని మేనేజర్‌గా బదిలీపై వచ్చిన తిరుపతిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గతంలో భూపాలపల్లి ఏరియాలో పనిచేసిన అనుభవం కలిగిన తిరుపతిని సింగరేణి యాజమాన్యం కేటికే 1వ గని మేనేజర్‌గా ఇటీవల తిరిగి నియమించింది. కాగా గురువారం అసోసియేషన్‌కు చెందిన వ్యవస్థాపకులు ఎంవి రావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటేశ్వర్లు, బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొప్పేర్ల రవికుమార్, పిట్ సెక్రటరీ కావు శ్రీనివాస్, నాయకుల సొత్తు సమ్మయ్య, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త

సింగరేణిలో ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న జీఎం గుండా మోహన్‌రెడ్డిని భూపాలపల్లి ఏరియా అధికారులు గురువారం ఘనంగా సన్మానించారు. సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జీఎం సయ్యద్ హబీబ్‌హుస్సేన్ శాలువా కప్పి సన్మానం చేసి ఆయన సింగరేణిలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం వెంకట్రామిరెడ్డి, అధికారులు జోతి, వెంకటరమణ, దయాకర్, సురేఖ, మారుతి, సాగర్, సంపత్‌రెడ్డి, ప్రదీప్, గుండు రాజు తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధూకర్

కాటారం, ఆగస్టు 22, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు గుండ్లపల్లి అశోక్-రాధిక వివాహం శుక్రవారం స్థానిక ఎల్‌జి గార్డెన్‌లో గురువారం జరిగింది. కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్, సీనియర్ నాయకురాలు శ్రీలక్ష్మి చౌదరి, నరివెద్ది శ్రీనివాస్, మార్క రాము గౌడ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల రుణమాఫీపై బిఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**అర్హులైన వారందరికి రుణమాఫీ చేస్తాం**

**భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు**

భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త

రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, 8 నెలల ప్రజాపాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దొంగ ధర్నాలు, దీక్షలు, రాస్తారోకో చేస్తున్నారని, వారిని ఎవరూ నమ్మే స్థితిలో లేరని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన జరిగన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం తగదని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ చేస్తామని, పదేళ్లలో ఏనాడు రైతుల గురించి మాట్లడని కేటిఆర్‌కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని ధర్నాలు, రాస్తారోకో చేయాలనుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల పాలనలో ఏం చేయనివారు అధికారం కోల్పోయిన తర్వాత రైతులను ఆందోళనకు గురిచేసి లబ్ధిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బుద్దిచెప్పినా ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో డబుల్ బుద్దిచెబుతారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మూడు విడతల్లో రుణమాఫీ చేసిందని వెల్లడించారు. చిన్న చిన్న పొరపాట్లతో కొంత మంది రైతులకరు రుణమాఫీ కాలేదని, అటువంటి రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించి క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలన చేస్తున్నారని అన్నారు. త్వరలోనే రైతులందరికి రుణమాఫీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని ఎంఎల్ఏ వివరించారు. ఈ సమావేశంలో పీసీసీ మెంబర్ చల్లూరి మధు, కౌన్సిలర్లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, నాయకులు పిప్పాల రాజేందర్, బుర్ర కొంరయ్య, పెరుమాండ్ల తిరుపతి, ఒడెల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి

**-బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా**

మహబూబాబాద్,ఆగస్టు22,(ప్రభాతవార్త



గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిల మేరకు ఎలాంటి షరతుల్లేకుండా రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు గురువారం జిల్లాకేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ మేరకు కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు అనేక అమలుకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. రైతుల ఖాతాల్లో రూ.17వేల కోట్లు రుణమాఫీ నిదులు వేశామని చెబుతున్నారని కనీసం 7.5వేల కోట్లు కూడా జమ కాలేదని ఆరోపించారు. ఎక్కువ ఎస్సి, ఎస్టి వారికే అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి మెడలు వంచి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాడుతామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ అని వారి కోసం ఎంతదూరమైన వెళ్తామన్నారు. కాగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన ధర్నాలో నాయకులు అంతంత మాత్రంగానే వచ్చారని పలువురు చర్చించుకుంటున్నారు.

-రుణమాఫీ ధర్నాలో కానరాని రైతన్నలు:

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో చేపట్టిన ధర్నాలో కనీసం ఒక్క రైతన్న కానరాలేదని పలువురు విమర్శిస్తున్నారు. అసలు బిఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతుందని, పార్టీ సెకండ్ క్యాడర్ నాయకుల్లో అయోమయం నెలకొంది. రైతుల కోసం చేపట్టిన ధర్నాలో రైతులను పిలువకపోవడం ఏంటని పార్టీలో అంతర్గతంగా చర్చ సాగుతుంది. ఈ ధర్నాలో మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, యాళ్ల మురళిధర్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# సామాజిక న్యాయసమరంలో న్యాయవాదులు ముందుండాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు22,(ప్రభాతవార్త



సామాజిక న్యాయ సమరంలో బహుజన న్యాయవాదులను భాగస్వామ్యులను చేసి ముందుండాలని ఐఎల్‌పిఎ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం దేవరాజ్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లాకేంద్రంలోని కోర్టు ఆవరణలో ఈ నెల 25న హైద్రాబాద్‌లో జరిగే న్యాయసదస్సుకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం గత 60ఏండ్లుగా ఎన్ని పోరాటాలు చేసినా పాలక వర్గాలు స్పందించడం లేదని, స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు దాటినా స్వేచ్ఛ, సమానత్వం కోసం రాజ్యాంగాన్ని వ్రాసుకున్నా 90శాతం ప్రజలకు ఇంకా న్యాయం జరుగడం లేదన్నారు. ఈ నెల 25న జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కొంపెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాయిని నరేందర్, మాధవకృష్ణ, నరహరి, మామిడాల సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, కిష్టయ్య, ఆనంద్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, జయపాల్‌గౌడ్, శ్రీనివాస్, సునిత, జయకృష్ణ, మున్న తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనె ఉంది

**-గుడుంబాను తరిమికొట్టాలి**

**-రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య**

మహబూబాబాద్,ఆగస్టు22,(ప్రభాతవార్త



మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని గ్రామాల్లో పెరుకపోయిన గుడుంబా మహమ్మారిని తరిమికొట్టాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య అన్నారు. గురువారం మండలంలోని మొట్లతండా గ్రామపంచాయతీలో గుడుంబా స్థావరాలపై పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గుడుంబా వల్ల అనేక కుటుంబాలు వీదిన పడ్డాయని, గుడుంబా సేవించడం వలన అనారోగ్యం బారిన పడుతారన్నారు. తద్వారా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, కుటుంబ యజమానిని కోల్పోతే వారిమీద ఆధారపడిన వారి గురించి ఒకసారి ఆలోచించాలన్నారు. యువత మత్తుపానియాలకు దూరంగా ఉండాలని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. యువత మీరు ఎంచుకున్న మార్గాన్ని సక్రమైన దారిలో చేరుకోని మీ కుటుంబానికి, గ్రామానికి పేరు తీసుకరావాలని సూచించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకాలపాలకు పాల్పడితే వారి వివరాలు తెలియపరుచాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం నూతన చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రహమత్‌అలీ, హెడ్‌కానిస్టేబుల్ జాకీర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు ఏస్లా లింగయ్య, జమ్ముల యాదగిరి, సుంచ నారాయణ, ఎస్లావ శ్రీశైలం, వర్రె వెంకన్న, కుమార్, కిషన్, లక్ష్య, వీరన్న, వాల్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు అందజేత

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు22,(ప్రభాతవార్త

స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలుగు సేవాసమితి ఆఫ్ నెబ్రాస్కా ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ ఈదులపూసపల్లి పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ పీటర్ ప్రవీణ్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద పిల్లలపై చూపించే ఔదర్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలకు అన్నిరకాలుగా సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్మీడియెట్ వరకు ప్రతి యేడాది రూ.12వేల చొప్పున స్కాలర్‌షిప్ వస్తుందని తెలిపారు. ఫౌండేషన్ కోశాధికారి ఆకుల శ్రీకాంత్, ఎస్.గోవర్ధన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రామ్మోహన్, శ్రీనివాస్, స్వప్న, కోటయ్య, ఓంప్రకాష్, వెంకటేశ్వర్లు, చాంప్లా, శ్రీదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా పద్మాబాయి జన్మదిన వేడుకలు

**-సేవాలాల్‌సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మాబాయి**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు22,(ప్రభాతవార్త



సేవాలాల్‌సేన రాష్ట్ర మహిళావిభాగం అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయి జన్మదిన వేడుకలు సేవాలాల్‌సేన ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం నాయకురాళ్లు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రిల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మాబాయి ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవి, భూక్య లక్ష్మి, అనసూర్య, మాలోతు సునిత, బి.పూజ, హరికిషన్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాబ్‌మేళ

మహబూబాబాద్,ఆగస్టు22,(ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలెక్ట్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మహబూబాబాద్, మరిపెడ శాఖలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్, రెసెప్షనిస్ట్ ఖాళీల కొరకు అర్హత కలిగిన అభ్యర్థులనుండి ధరకాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయసు 23నుండి 30సంవత్సరాల వయసు గల అభ్యర్థులు డిగ్రి అర్హతతో పాటు నెలకు రూ.10నుండి 15వేలు వేతనంగా పొందవచ్చన్నారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 23న ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 25లో విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు సంస్థ హెచ్.ఆర్ నెం.8008017487ను సంప్రదించాలన్నారు.

# నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు కీలకం

బయ్యారం,ఆగస్టు22,(ప్రభాతవార్త



నేరాల నియంత్రణ, కేసుల చేదనలో సిసి కెమెరాల పాత్ర కీలకం అని సిఐ రవికుమార్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక సిసి కెమెరా వందమంది పోలీస్ సిబ్బందితో సమానమని సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించవచ్చన్నారు. స్వీయ రక్షణకై తమ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. ఎమైనా ఇబ్బందులు తలెత్తితే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల హామిలను నెరవేర్చని చరిత్ర హీనుడు రేవంత్‌రెడ్డి

**-మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మరిపెడ,ఆగస్టు22,(ప్రభాతవార్త



ఎన్నికలకు ముందు ప్రజలకు సాధ్యంకాని హామిలిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోయాడని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మండల కేంద్రాల్లో రైతుల పక్షాన నిలబడి పూర్తిస్థాయిలో రెండులక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ రెండు గంటల పాటు ధర్నా చేపట్టి తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుకాని హామిలు ఇచ్చి అవి నెరవేర్చడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారన్నారు. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, మాజీ ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మాజీ జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, బి.మాణిక్యం, వెంకన్న, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడులతో భయాందోళనలో గ్రామస్థులు

బయ్యారం,ఆగస్టు22,(ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట, గంధంపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలో మంగళవారం రాత్రి తండ్రికొడుకులపై వీదికుక్కల దాడి మరువకముందే మరో యువకుడిపై కుక్కలు దాడులు చేశాయి. దీంతో గ్రామంలో ప్రజలు బయటకు వెళ్లాలంటే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబందిత అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద తగ్గించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా కుక్కకాటుకు గురైన వ్యక్తికి తక్షణమే వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. రేబిస్ చికిత్సకు అవసరమైన అన్ని మందులను మండలకేంద్రాల్లోని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తే కుక్కకాటు వలన వచ్చే రేబిస్ వ్యాధితో పాటు మరెన్నో వ్యాదులు ప్రజలను కభళించే ప్రమాదం ఉందని వారు వాపోతున్నారు.

## హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

*నర్సింహులపేట,ఆగష్టు 22, ప్రభాతవార్త*



హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు రైతులకు 2లక్షల రుణమాణీ ఏలాంటి షరతులు లేకుండా అమలు కోరుతూ మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో ధార్న నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపిటీసి పోరం అధ్యక్షులు రవికుమార్, దేవేందర్ నాయక్, నాయకులు బండి రమేష్, రవీందర్‌రెడ్డి, మంచాల శ్రీశైలం, సత్తిరెడ్డి, వెంకటేశ్వర్లు ,సురేష్, మదు, బద్రు, లక్పతి, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి

*దంతాలపల్లి,ఆగష్టు 22, ప్రభాతవార్త*



రైతులకు ఏలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన వారందరికి రుణమాఫీ చేయాలని కోరుతూ రాష్ట్రపార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ ఆదేశాల మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సూచనల మేరకు జడ్పి వైస్‌చైర్మెన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఖమ్మం జాతీయ రహాదారిపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమితీ అద్యక్షులు ఒలాద్రీ మల్లారెడ్డి, నాయకులు గొడిశాల సంజీవ, మండల పార్టీ అద్యక్షులు వేణు, ఎస్సీ సెలన అద్యక్షులు మద్దిరాల వీరస్వామి, యూత్ నాయకులు కిషోర్, మాజీ ప్రజాప్రతినిదులులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

*భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త*



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పలు విద్యార్థి సంఘాలు గురువారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పలు పార్టీలు, కార్మిక సంఘాలకు చెందిన నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ టిఎస్ నాయకుల ఎలుకటి రాజయ్య, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపల్లి మల్లేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్, అంబాల అనిల్‌కుమార్, పెండెల దేవరాజ్, రేణుకుంట్ల మహేష్, బచ్చల చిరంజివి, రత్నం కాంతయ్య, నాగుల కళ్యాణ్ తదితరులు పాల్గోన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా భాస్కర్

*చిన్నగూడూరు,ఆగస్టు22,ప్రభాతవార్త*



మండల నూతన వ్యవసాయ అధికారిగా భాస్కర్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు.

## చిన్నగూడూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పి

*చిన్నగూడూరు,ఆగస్టు22,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం తొర్రూరు డిఎస్పి వి.సురేష్ సందర్శించారు. సాధారన తనిఖీలో భాగంగా స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. డయల్ 100కు త్వరగా రెస్పాండ్ కావాలన్నారు. 5ఎస్‌ను అమలుచేయాలని సూచించారు. డిఎస్పి వెంట సిఐ రాజ్‌కుమార్, ఎస్సై ఝాన్సీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహాధర్నా

*చిన్నగూడూరు,ఆగస్టు22,ప్రభాతవార్త*



బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదేశానుసారం మండలకేంద్రంలో రైతులతో కలసి షరతుల్లేకుండా రుణమాఫి అమలు చేయాలని కోరుతూ గురువారం ధర్నా నిర్వహించినట్లు టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. అనంతరం స్థానిక తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, మాజీ ఎంపిపి వల్లూరి పద్మా వెంకట్‌రెడ్డి, మంగపతిరావు, దారాసింగ్, ముత్తయ్య, శ్రీను, చంద్రశేఖర్, అంబరీష, నాగరాజు, గండి ఉప్పలయ్య, పిల్లి శ్రీరాములు, సోషల్ మీడియా అధ్యక్షుడు బాదావత్ సురేష్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటీసీ సాగర్

*చిట్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త*



మండలంలోని ఒంటిప్పతండ గ్రామాలలో లంబాడి యువతుతు తీజ్ ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ గొర్రె సాగర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి అన్ని శుభాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

*గార్ల, ఆగష్టు22 ప్రభాతవార్త:*

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టి ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టి మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెటిఆర్ ఆదేశాలు, ఇల్లందు నియోజక వర్గ మాజిశాసనసభ్యురాలు, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ హరిప్రియానాయక్ పిలుపులో భాగంగా గురువారం మండల పార్టి ఆద్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో రోడ్‌పై బైటాయించి హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తు దర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులందరికి 2లక్షల రుణాలు మాఫి చేస్తామని హామీలు చేసి కొందరికే మాఫి జరిగినవని, ఎకరాకు రైతు భరోసా కింద 15000 రూపాయలు ఇస్తామని హామీలు చేసి రైతు భరోసా అసలు లేకుండా పోయిందని విమర్శించారు. రైతు బరోసా అమలు చేయాలని, రైతులందరికి 2లక్షల వరకు రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఉపాద్యక్షులు బుడిగ మురళి, గార్ల1 మాజీఎంపిటిసి శీలంశెట్టి రమేష్, రైతునాయకులు పానుగంటి రాధాకృష్ణ, వీరారెడ్డి, నూనావత్ నరసింహ, మీగడ, భూక్య రాజు, చంద్రశేఖర్, సంగిశెట్టి ప్రభాకర్, పుల్లూరి వెంకటేశ్వర్లు, కళ్యాణ్, వెంకట్, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## గ్రామాల వారీగా తేదీలు ప్రకటించాలి

*నెల్లికుదురు,ఆగష్టు 22, ప్రభాతవార్త*



రుణమాఫీలబ్దిదారులకు ఎస్‌బిఐ అధికారులు గ్రామాల వారిగా తేదీలు ప్రకటించి, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు అన్నారు. ఈ మేరకు గురువారం బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల రైతులు బ్యాంక్ రావడంతో ఇబ్బందులు ఎదురౌతున్న దృష్ట్యా గ్రామాల వారిగ తేదీలను ప్రకటిండడంతోపాటు మండలంలోని అయా గ్రామపంచాయతీల్లో రుణమాఫీ జాబితాలను అంటించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు, పెరుమాండ్ల పుల్లయ్య, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కళలు చెరగని సృతులు

*నెల్లికుదురు,ఆగష్టు 22, ప్రభాతవార్త*



కళలైన ఆటపాటలతో శారీరక శ్రమను మర్చిపోవడమే కాకుండా కొన్ని ప్రత్యేకమైన కళలు సృతులుగా మిగిలిపోతాయని మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్కెర నాగేంద్రచారీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, జిల్లా కేంద్రంలోని డిపిఅర్‌ఓ కార్యాలయంలో గురువారం జానపద కళా దినోత్స వంను పురస్కరించుకుని కేక్‌ను కట్‌చేసినట్లు తెలిపారు.

## 25శాతం రుణాలు మాత్రమే మాఫీచేశారు

*ఇనుగుర్తి,ఆగష్టు 22, ప్రభాతవార్త*

ఎటువంటి ఆంక్షలు లేకుండా రుణాలను మాఫీ చేయాలని, కేవలం 25శాతం రుణాలు మాత్రమే మాఫీచేసి రైతులను మోసం చేస్తున్నారని బిఅర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పెద్దబస్టాండ్ సెంటర్లో గ్రామశాఖ అధ్యక్షులు బేతుమల్ల చంద్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యుటి తహశీల్దార్ ఆకుల రవికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, పింగిళి శ్రీనివాస్, గండు నాగయ్య, గుండ్రపల్లి దేవేందరన, వీరు నాయక్, మంగ్యా నాయక్, హరిచంద్రునాయక్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం...

## పొంచి ఉన్న ప్రమాదం

నెల్లికుదురు, ఆగష్టు 22, ప్రభాతవార్త



ఫోటోలో కన్పిస్తున్న చిట్టడవి మధ్యలో దారి ఉన్నట్టి దృశ్యం ఎక్కడో ఫారెస్టులో అనుకుంటే పొరపాటే సుమా,ఇది ఎక్కడో కాదు మండల కేంద్రంలోని కూతవేటు దూరంలో ఉండి నిత్యం జనం,వాహానాలతో రాత్రి,పగలు తేడా లేకుండా ఖమ్మం హైవేను కలుపుతూ అస్పత్రి ముందు నుండి మెడల్‌స్కూల్ వయా బ్రాహ్మణకొత్తపల్లికి పోయే బైపాస్ రోడ్డు ఇది. రోడ్డుకు ఇరువైపుల ముళ్ళచెట్లు పెరిగి,పెరిగి చివరకు రొడ్డును కన్పించకుండా చేసి,వచ్చి పోయే వాహానదారులకు ప్రమధాలు జరుగటానికి అనువుగా మారిన,ఈ రోడ్డు ఏఏ అధికారికి కానీ,చివరకు గ్రామపంచాయతీ వారికి కానీ కన్పించకపోవడం బాధాకరం.ఇదే రోడ్డుపై పలుసార్లు చెట్ల మధ్యలో రొడ్డు కన్పించక ఇప్పటికే 3,4 ప్రమాధాలు జరిగిన సంఘటనలున్నాయని,పగలే పరిస్థితి ఇలా ఉంటే రాత్రి వాహానాల రవాణా పరిస్థితి ఊహించలేమని ప్రజలు తెలుపుతున్నారు. రోడ్లు,ఇండ్లు,గ్రామాలు,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిత్యం గ్రామపంచాయతీ పరిధి అధికారులు పర్యవేక్షించాలని హుకుం జారీ చేసే సంబంధిత శాఖ అధికారి ఎంపిడిఓకు కూత వేటు దూరంలో ఉన్న ఈ అపరిశుభ్ర వాతావరణంను పట్టించుకోకపోవడంతో మండల కేంద్రంలోనే ఇలా ఉంటే మండలంలోని వివిద గ్రామాల్లో పరిస్థితి ఏమిటీని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ? ఏదిఏమైన అధికారి పర్యవేక్షన లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి ముళ్ళ కంచెలను తొలగించి,రొడ్డు ప్రమాధాలు జరిగిన తరువాత అయ్యే పాపం..అనే బదులు ముందుగానే చర్యలు తీసుకుని ప్రమాధాలను ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

## గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దాలి -ఎస్సై సతీష్

మరిపెడ,ఆగష్టు22,ప్రభాతవార్త

ప్రజలు, వ్యాపారులు అక్రమ వ్యాపారాలకు పాల్పడకుండా మరిపెడ మండలాన్ని గుడుంబా రహిత మండలంగా తీర్చిద్దాలని మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ అన్నారు. గురువారం మండలంలోని దరావత్‌తండా, రాముతండాల్లో సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 400లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 25లీటర్ల నాటుసారాయిని స్వాదీనం చేసుకొని బాద్యులైన ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా తండా వాసులకు గుడుంబా కాచినా, విక్రయించినా, గుడుంబా సేవించడంపై కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబాను చిన్నతనంలోనే సేవించడం వలన 25సంవత్సరాల్లోనే తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా సుఖవంతమైన జీవితాలను గడుపాలన్నారు. మద్యం సేవించి వాహానాలు నడుపరాదని, మైనర్లు వాహానాలు నడిపితే బండి ఓనర్‌పై కేసు నమోదు చేస్తామన్నారు. ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించవద్దన్నారు. ఈ దాడుల్లో రెండవ ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

బయ్యారం,ఆగష్టు22,ప్రభాతవార్త

మండలంలోని జగనతండా గ్రామంలో గుడుంబా స్థావరాలపై ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలసి గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 12లీటర్ల గుడుంబా, 100లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ మండలంలో అక్రమంగా గుడుంబా తయారుచేసినా, బెల్లం రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా రహిత మండలంగా బయ్యారాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. గుడుంబా సేవించడం వల్ల కలిగే అనారోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘరానా మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

ప్రభాతవార్త- సుబేదారి:



అంతరాష్ట్ర ఘరానా మోసాలకు పాల్పడుతున్న ముఠాను ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణరెడ్డి, వరంగల్ టాస్క్ ఫోర్సు అరెస్ట్ చేసినట్లు అరెస్టుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. నింధితులు నిమిత్ కపాసి(47), సుమన్ కపాసి(42), అను వ్యక్తులు హింది, గుజరాతీ, బెంగాలీ ఇంగ్లీషు బాషలలో అనర్గళంగా మాట్లాడుతూ నకిలీ ఐడెంటిటీ కార్డు సీబీఐ ఐడెంటిటీ కార్డు, బ్యాంక్ మేనేజర్ ఐడెంటిటీ కార్డ్, ప్రెస్ కార్డ్‌లను చూపిస్తూ తనను పరిచయం చేసుకొని అమాయకులను షేర్ మార్కెటులలో పెట్టుబడి అని, వివిధ కంపెనీలలో పెట్టుబడి పేరుతో కోట్లలో మోసం చేస్తూ హైదరాబాద్, పూణే, విశాఖపట్నం, వరంగల్ మొదలగు నగరాలలో చాలా మందిని మోసం చేశారు. జులైవాడకు చెందిన సయ్యద్, రియాజ్, అను వ్యక్తి, ప్రవీణ్‌కుమార్‌లకు జాబ్ ఇప్పిస్తానని చెప్పి కొంత మంది బాధితుల నుండి 1,34,00,000 రూపాయలు తీసుకొని మోసం చేసి పారిపోగా తేది 22-08-2024 రోజున సాయినగర్ కాలనీలో అరెస్ట్ చేసి అతని వద్ద నకిలీ సీబీఐ ఐడెంటిటీ కార్డ్, ప్రెస్‌కార్డ్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఐడెంటిటి కార్డ్, నకిలీ ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, ఐడెంటిటీ కార్డ్స్ గోల్డ్‌రింగ్, 7800, నకిలీ బ్యాంకు చెక్కులు స్వాధీనం పరుచుకున్నారు.

## ఎస్సై అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కండె రవి మహారాజ్

గణపురం, ఆగష్టు 22, ప్రభాతవార్త



గణపురం మండల మైలారం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు వచ్చినటువంటి గణపురం ఎస్సై రేఖ అశోక్‌ను ధర్మ సమాజ్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి, మాజీ జెడ్‌పిటిసి ముత్యాల రాజయ్య, త్రమాజీ సర్పంచ్ చుక్క రవి, పబ్బ సదయ్య, భూక్య సమ్మయ్య, నగేష్, రమేష్, శ్రీధర్, నల్లని నర్సింగరావు, యువకులు పబ్బ ప్రశాంత్, శ్రీను, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని కమా లాపూర్ గ్రామానికి చెందిన సింహం అనే యువకుడు చికిత్స పొందుతూ గురువారం మృత్యువాత పడ్డాడు. గత పది రోజుల కిందట పని నిమిత్తం ఏమనపల్లి వెళ్లి తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామమైన కమాలాపూర్‌కు వస్తుండగా మార్గమధ్య గ్రామంలో ప్రధాన రహదారిపై ఒకసారిగా ఎదురుగా బర్రె అడ్డు వచ్చింది. దాంతో ఆ బర్రెను తప్పించే క్రమంలో సదరు వ్యక్తి కిందపడిపోగా తనకు తీవ్ర గాయమైంది. అప్పటినుంచి వరంగల్‌తో పాటు హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. కాగా పరిస్థితి విషమించి గురువారం మృత్యువాత పడ్డట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. మృతుడు అవివాహితుడు కాగా వారి తల్లితండ్రులు ఇదే గ్రామంలో వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. తమ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



# నేరాలు-దారుణాలు

## గుడుంబా విక్రయిస్తే చర్యలు

నర్సింహులపేట,ఆగష్టు 22, ప్రభాతవార్త



గుడుంబాను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ అన్నారు. గురువారం మండలంలోని దాసుతండాలో గుడుంబ స్థావరాలపై దాడుడు నిర్వహించి 100లీటర్ల బెల్లం పానకం, 10లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రమేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరంతో జిపి కార్మికుడు మృతి

ఇనుగుర్తి,ఆగష్టు 22, ప్రభాతవార్త



విషజ్వరంతో గ్రామపంచాయతీ సిబ్బంది మృతి చెందిన సంఘటన మండలంలోని పాత తండాలో చోటు చేసుకుంది. మృతుని కుమారుడు ఇస్లావత్ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం...తన తండ్రి ఇస్లావత్ చీన్యా (60)వారం రోజులుగా జ్వరంతో బాదపడుతుండగా ఖమ్మంలోని ఓ ప్రవేట్ అస్పత్రిలో చికిత్స చేయించామని, పరిస్థితి విషమి చడంతో బుధవారం మృతి చెందినట్లు తెలిపారు.

## రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలి

-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి

గణపురం, ఆగష్టు 22, ప్రభాతవార్త



ఎలాంటి షరతులు లేకుండా రైతులకు 2 లక్షల రూపాయలు ఋణమాఫీ చేయాలని గణపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాలతో మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు, రైతుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ..రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టారని, ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణాలు మాఫీ చేయాలని, లేని పక్షంలో రైతులకోసం పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొరెడ్డి పూర్ణచెంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు నడిపెల్లి మధుసూదన్ రావు, తోట మానస శ్రీనివాస్, రామంచ భద్రయ్య, పెంచాల రవీందర్, కట్ల ప్రశాంతి శంకరయ్య, గంధం ఒదాకర్, నాయకులు బైరగని కుమారస్వామి, జనయ్య, దాసరి రవి, రాందాస్ రాజు, పల్లెబోయిన సదయ్య, కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, ఈర్ల సారయ్య, మార్త సుధాకర్, మద్దెల అశోక్, మంద రాజు, అమ్మరాజు తిరుపతి, గాజర్ల చింటు, వీసం భరత్ రెడ్డి, గండు శ్రీధర్, బొబ్బల సాంబయ్య, జలిగపు రవి, శ్రీపెల్లి రమణాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నబోయిన కృష్ణ, దేవిశెట్టి రామ్నార్సింహ రావు, అల్లూరి శ్రీనివాస్, చౌదరి రాజయ్య, యూత్ నాయకులు సాయిరాం, విష్ణు,అభి, వాజీద్, కన్ని, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు బుంగను పూడ్చాలి

చిట్యాల, ఆగష్టు 22, ప్రభాతవార్త

మండలంలోని నవాబుపేట గ్రామ శివారులోని పెద్ద చెరువుకు పడిన బుంగను పూడ్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గత ఏడాది భారీ వర్షాల కారణంగా పెద్ద చెరువుకు బుంగపడి నీరు వృధాగా పోయిందని రైతులు కొసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, చెక్క నరసయ్య, ఎండి జిలాని, సదానందములు తెలిపారు. ఈ మేరకు గురువారం రైతులు బుంగపడ్డ ప్రదేశాన్ని సందర్శించారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి చెరువుకు పడ్డ బుంగను పూడ్చాలని వారు డిమాండ్ చేశారు.

# వ్యాధి నిర్ధారణ పరీక్షలు పెంచాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అంటువ్యాధులు నివారణ చర్యలపై ప్రత్యేక సమావేశం..





**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యాధి నిర్ధారణ పరీక్షలు పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. అంటువ్యాధులు నియంత్రణ చర్యలపై గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్యాధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు 27కేసులు నమోదు అయ్యాయని, మళ్ళీ అదే నెలల్లో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలతో వైద్యాధికారులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి రోజు వ్యాధులు నమోదుపై నివేదికలు అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. రానున్న రోజులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందని సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. జిల్లాలో 47 ప్రైవేట్ ఆసుపత్రులున్నాయని, వైద్య పరీక్షలు తనిఖీ చేయాలని ఆదేశించారు. అనవసర పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటివరు 225 అనుమానిత కేసులకు పరీక్షలు నిర్వహించామని వాటిలో 9 డెంగీ, 2 మలేరియా కేసులు గుర్తించినట్లు తెలిపారు. డెంగీ నమోదు జరిగిన ప్రాంతాల్లో సమీపంలోని 50 ఇళ్ళ వరకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మంగళ, శుక్రవారాల్లో క్రమం తప్పక డ్రైడే కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని, డ్రైడే కార్యక్రమాలు నిర్వహణలో లార్వా విచ్చిన్నం చేయు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు ఆసుపత్రి పరిసరాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు ఆహ్లాదకరమైన మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, ఉప జిల్లా వైద్యాధికారి డా కొమురయ్య, డా శ్రీదేవి, డా రవి రాథోడ్, ఉమాదేవి, ప్రమోద్, ప్రోగ్రామ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాని రైతులు దరఖాస్తులు అందజేయాలి

## జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



**మహబూబాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు రుణమాఫి అమలుకాని రైతులు జిల్లా కేంద్రంలోని గ్రీవెన్స్‌లో ధరఖాస్తులు అందజేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల అన్నారు.

గురువారం రైతువేధికలో ఏర్పాటు చేసిన రుణమాఫి గ్రీవెన్స్ సెల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సంబందించిన వివిధ సాంకేతిక సమస్యలు ఆధార్ పేరు, బ్యాంకు ఖాతాలో పేరు తేడాలుంటే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ నిర్ధారణ జరుగని అర్హులైన రైతుల వివరాలు గ్రీవెన్స్ సెల్‌లో ఇవ్వాలని రైతులను కోరారు. రైతులు ఆందోళన చెందవద్దని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎడిఎ శ్రీనివాసరావు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## –జిల్లా వైద్యాధికారి మురళీధర్



**మహబూబాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. గురువారం కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని లక్ష్మీతండాలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం తండాలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఆదేశాల జారీ చేశామన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం అన్నారు.

అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలను సంప్రదించాలన్నారు. వైద్య పరీక్షలు చేసుకొని మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి మౌనిక, కొప్పు ప్రసాద్, ఒబిలిశెట్టి రామకృష్ణ, నరేష్, సక్రి, సంజన, శృతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి కిట్ల ద్వారా పరీక్షలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**శాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి కిట్ల ద్వారా పరీక్షలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రం అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు తగ్గాయని మళ్లీ వచ్చే వర్షాల వల్ల డెంగ్యూ, మలేరియా, జ్వరాలు రాకుండా రెండో విడత జ్వరం సర్వే త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో కాలం చెల్లిన మందులను ఉంచకుండా తిరిగి పంపించాలని అధికారులకు తెలిపారు. ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరుతూ రికార్డులను పరిశీలించి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల బరువు, ఎత్తును స్వయంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలకు సకాలంలో వస్తువులు పంపిణి చేయని ట్రాన్స్పోర్ట్ కు శోకాజు నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో లలిత దేవి, డిడబ్ల్యూఓ రాజమణి, సిడిపివో స్వాతి, ఎంపిడివో ఫణి చంద్ర, ఎంపివో బి.రంజిత్‌గౌడ్, డాక్టర్ సాయికృష్ణ, సూపర్వైజర్లు, సునీత, మంజుల, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ తదితులు పాల్గొన్నారు.



# దర్నాతో దద్దరిల్లిన వరంగల్ తూర్పు

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పలు ఆంక్షలతో రైతు రుణమాఫి చేయడం పై వరంగల్ తూర్పులో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని ఆధ్వర్యంలో సుమారు 20 నిమిషాలకు పైగా రోడ్డుపై బైఠాయించి భారీ ధర్నాతో పాటు మానవహారం నిర్వహించారు. రైతన్నకు అండగా నిలిచేందుకు రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ ఎపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు వరంగల్ తూరునపలో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది మొదటగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి తదనంతరం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక్క పెద్ద మోసం అంతేకాకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదు. రైతుల పొట్టకొట్టి సంబురాలు చేసుకునే ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పింది. 40 వేల కోట్లుకాని మొన్న ప్రకటించింది 17900 వేల కోట్లు కాని ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు మాత్రమే ఇలా ధగా చేస్తూ మోసం చేస్తే మిగతా రైతుల పరిస్థితి ఏంటి మరి, ఈ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుంది. ఈ రుణమాఫి వల్ల రైతులు బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి రైతులు మొర పెట్టుకుంటున్నారు. అడ్డగోలు ఆంక్షలు అర్ధంలేని షరతులతో రైతులకు మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే వున్నాయి. అని నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్లన్న రవి, సిద్దం రాజు, టి.రమేష్‌బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, రైతు సంఘాల సభ్యులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : దోర్నకల్, మహబూబాబాద్ టౌన్, మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364